నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం డిసెంబర్ 18, 2024 www.navatelangana.com

## ఇరుముడులతో.. అయ్యప్ప స్వాములు శబరిమలకు..

### అయ్యప్ప దేవాలయంలో.. 34వ రోజు మహా అన్నదానం

నవతెలంగాణ-నర్సంపేట



శ్రీశ్రీ ధర్మ శాస్త్రా అయ్యప్ప దేవాలయంలో శబరిమలకై ఇరుముడులతో నర్సంపేటకు చెందిన స్వాములు బయలు దేరారు. మంగళవారం అయ్యప్ప దేవాలయంలో 34వ రోజు మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ సేవా చారిటేబుల్ ట్రస్టు కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ నేతృత్వంలో మాలాధార స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబసమేతంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైయ్యారు. శబరిమలైకు వెళ్తుతున్న స్వాములు ప్రయాణం సురక్షితంగా సాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్, అర్చకులు దివేష్ మిశ్రా, ప్రధాన కార్యదర్శి చింతల సాంబరెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాంఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, దొడ్డ వేణు, మల్యాల రాజు, శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు, దేశి రాములు, దాతలు గాట్ల సాయిరామ్, నవ్యశ్రీ, మిట్టపల్లి శంకరావు, సాహసిరావు, పసునూటి వెంకటేశ్వర్లు, శోభ, లక్కెర సంపత్, రాధిక దంపతుల కుమారుడు పవన్ జున్నూర్ వెంకటేశ్వర్లు, కార్తీక్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ -నర్సంపేట



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన్న లక్ష్మి అన్నారు. మంగళ వారం డిపో ఆవరణలో ఉద్యోగులకు నర్సం పేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో ఐ.రాజేంద్ర ప్రసాద్ (హైదరాబాద్ )సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ ట్రైనర్ డిపో ఉద్యోగులకు సైబర్ నేరాలు, వాటి పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. మొబైల్ హాక్ 67కి డయల్ చేసి తెలుసుకోవడం, ఏపీకే ఫైల్స్ తీసివేయడం, తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీ చెప్పడం, ఓఎల్ఎక్స్, లాటరీ, క్రెడిట్ కార్డు వినియోగంపై చెప్పి ఎవరికైనా సైబర్ ఫోన్ వచ్చి మీరు మీకు తెలియకుండా వారికి ఓటీపీ చెప్పినా వెంటనే గంట లోపు 1930 నెంబర్ కి కాల్ చేస్తే లేదా 100 కి డయల్ చేసి విషయం తెలియజేయాలన్నారు. డిపో ఉద్యోగులకు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట ట్రైన్ ఎస్సై రోహిత్, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్ వైజర్ డీఎస్ నారాయణ, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఆఫీస్ స్టాఫ్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సమ్మెలో పాల్గొన్న పర్వతగిరి ఎస్ఎస్ఏ ఉద్యోగులు

నవతెలంగాణ-పర్వతగిరి



మహిళా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) తెలంగాణ రాష్ట్ర జాక్ కమిటి ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం పర్వతగిరి ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించాలని, ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉద్యోగులు, ఎమ్మార్సీ ఉద్యోగులు, కేజీబీవి ఉద్యోగులు, ఇతర ఎస్ఎస్ఏ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని నల్లబెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగ ళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం గ్రామాలలో సర్వేను నిర్వహిస్తున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయన్నారు. గ్రామాలలో సర్వే నిర్వహించే అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. సర్వే అధికారులు పారదర్శకంగా సర్వేను నిర్వహించాలని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే అధికారులతో పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, మాలోతు మోహన్, జిల్లా మునీందర్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, బత్తిని మహేష్, తిరుపతి, కుమారస్వామి, ఐలయ్య, ప్రభాకర్, పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకై సర్వే

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- వర్ధన్నపేట



ప్రభుత్వం పేదలకు ఇల్లు నిర్మించేందుకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారులు నిర్వహి స్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వే నిర్వహించి ఇండ్లు నిర్మించడం సంతోషకరమైన విష యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న మండల యూత్ నాయకులు యాకాంతంలు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల అమలులో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు చేస్తామని, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ఇంటింటి సర్వేలు అధికారులు నిర్వహిస్తున్నారన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సారథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరవుతాయని, గ్రామాల్లోకి వచ్చే సర్వే అధికారులకు సహకరించి దరఖాస్తుదారులందరూ అధికారుల వద్ద ఉన్న యాప్‌లో వారి వివరాలను నమోదు చేసుకోవాలని వారు కోరారు. పార్టీలకతీతంగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని వర్ధన్నపేట మండల పక్షాన వారు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతంలు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల అరెస్ట్

నవతెలంగాణ - పర్వతగిరి

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని ఏళ్ల తరబడి ఆందోళనలు చేస్తున్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నాకు పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో ముందస్తుగా పర్వతగిరి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు అదుపులో తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో కరుణాకర్, రజినిబాబు, వెంకన్న, కొమురయ్య తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను ఎన్ని ప్రభుత్వాలు మారినా ఫలితం లేదని, ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## వేగవంతంగా కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



వేగవంతంగా కల్వర్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హన్మకొండ పరిధిలో స్మార్ట్ సిటీ నిధులతో జవహర్ నగర్ కల్వర్టు, రాజాజీ నగర్ కల్వర్టు, అజర హాస్పిటల్ ప్రాంతంలో నిర్మిస్తున్న కల్వర్టులను కమిషనర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కల్వర్టులకు సంబంధించిన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నందున మిగిలిన పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ సంతోష్ బాబు, డిఈ రవి కిరణ్, ఏఈ సతీష్ స్మార్ట్ సిటీ పీఎంఈ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత ప్రతిభను వెలికితిసేందుకే సీఎం కప్..

### రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖామంత్రి కొండా సురేఖ, కలెక్టర్ సత్యశారద

నవతెలంగాణ-వరంగల్



గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడా ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి ఒలింపిక్స్‌లో పథకాలు సాధించాలనే లక్ష్యంతో సీఎం కప్‌ను నిర్వహి స్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవదాయ శాఖామంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను మంత్రి కొండా సురేఖ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, వర్చువల్ ద్వారా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలి పారు. స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తూ, బడ్జెట్‌లో క్రీడలకు రూ.375 కోట్లు కేటాయించిందని మంత్రి అన్నారు. మొత్తం నాలుగు అంచెల్లో గామీణ, మండల, జిల్లా, రాష్ట్ర పోటీలు జరుగుతున్నాయని తెలి పారు. వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లోని దాదాపు 6 వేల మంది క్రీడాకారులకు గ్రామీణ, మండల, మునిసిపల్ స్థాయిల్లో పలు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయికు ఎంపికైనాంన్నారు.. పారా ఒలింపిక్ క్రీడల్లో జాతీయ పథకాన్ని ఎగరవేసిన దీప్తి జీవన్ జ్యోతిని, జిల్లాకు వన్నె తెచ్చిన మరో ఎంతో మంది క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వం కల్పి స్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి, ఏకాగ్రతకు, పోటీ తత్వానికి పెంచడానికి ఉపయోగపడుతాయన్నారు. క్రీడాపోటీలలో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహ పడొద్దని, ముఖ్యంగా కోచ్‌లు ఓడి పోయిన క్రీడాకారులకు మానసిక స్థైర్యం కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. మంగళ వారం నుండి 21వ తేదీ వరకు వరంగల్‌లోని ఓ సిటీ స్టేడియంలో, చింతల్ మైదానంలో 36 క్రీడాంశాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి, రాష్ట్ర స్థాయిలో అధిక పతకాలు సాధించి వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు. వర్చువల్ ద్వారా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే జీవితంలో ఎదుగుతారన్నారు. విద్యార్థి రోజూ నడక, పరుగు వ్యాయామం చేస్తేనే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికై క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆజాంజాహిమిల్లు కార్మికభవన్‌ను కబ్జాల నుండి కాపాడాలి..

### హక్కుల సాధనకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

### సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆజంజాహి మిల్లు కార్మిక భవన్ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి నూతన కార్మిక భవన్ ను నిర్మించాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కాశిబుగ్గలోని ఆజంజాహి మిల్లు కార్మిక భవనం కూల్చిన స్థలాన్ని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈసందర్భంగా ఆజంజాహి మిల్లు కార్మిక భవన స్థలాన్ని కబ్జాల నుండి రక్షించాలని, తక్షణమే నిధులు కేటాయించి నూతన కార్మిక భవనాన్ని నిర్మించాలని సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర సంతరించుకుని ఎంతోమందికి ఉపాధి కల్పించిన చారిత్రక నేపథ్యం ఉన్న ఆజాంజాహి మిల్లు స్థలాలు కబ్జాదారుల పాలవుతున్నాయని, కాశిబుగ్గ ప్రాంతంలో కార్మికులు నిర్మించుకున్న కార్మిక భవన్‌ను కూల్చి ఆ స్థలాన్ని ప్రైవేటు కబ్జాదారులు ఆక్రమించుకొని నూతనంగా సొంత భవనాలు నిర్మించుకునేందుకు కూల్చిన స్థలాన్ని చదును చేస్తుండగా వారికి ప్రభుత్వ, అధికార పక్షాలు వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా కార్మికుల భవన్‌ను రక్షించి నూతన కార్మిక భవనాన్ని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలు ఇలాగే కబ్జాదారుల పక్షాన ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకుడు కొండా మురళి కార్మికుల పక్షాన నిలబడి పోరాడాలని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేట్ కబ్జాదారుల పక్షాన కొండా మురళి నిలవడం సరికాదన్నారు. ఇప్పటికైనా కొండా మురళి కార్మికుల పక్షాన నిలబడి కబ్జాదారుల నుండి కార్మిక భవన్‌ను కాపాడాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రంగయ్య హెచ్చరించారు. స్థలాన్ని కాపాడుకునేందుకు ఆజంజాహి మిల్లు కార్మికులతో పాటు అన్ని రంగాల కార్మికులు ముందుకు రావాలని, నిర్లక్ష్యం చేస్తే కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. తమ హక్కుల రక్షణకు కార్మికులంతా ఐక్యంగా ఉండాలని రంగయ్య పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, ఆరూరి కుమార్, ఎండీ. బషీర్, వలదాసు దుర్గయ్య నాయకులు సాంబమూర్తి, చుక్క ప్రశాంత్, బాషా, భవాని, పులుమాటి శివ, లక్క రమేష్, మేకల లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు రూ.18 వేల వేతనాన్ని నిర్ణయించాలి



### ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-వరంగల్

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రూ. 18వేల ఫిక్స్‌డ్ వేతనం, పని భద్రత హామీలను అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో డిసెంబరు 15 నుండి 31 వరకు జరిగే రాష్ట్ర వ్యాప్త బస్సు జాతాను జయప్రదం చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 28 వేల మంది ఆశా వర్కర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఆరోగ్య వారధిలా పనిచేస్తున్నారన్నారు. వీరు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సూచనలు, సలహాలు ఇస్తూ గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం వేతనాలు ఇవ్వకుండా పారితోషికాల పేరిట వీరి శ్రమను కారు చౌకగా దోపిడీ చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆరోగ్య వ్యవస్థకు మూల స్తంభాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వీరికి ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లిస్తూ పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని, సమాజంలో గౌరవప్రదమైన జీవితం జీవించడానికి ఆశలకు అన్ని రకాలుగా మౌళిక సదుపాయాలు కల్పించాలని తదితర సమస్యలను పరిష్కారం కోసం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు జాత ఈనెల 28న వరంగల్ చేరుకుంటుందని ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఆశా వర్కర్లంతా ఈజాతా కార్య క్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు. ఈపోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షరాలు సిహెచ్ రాణి, రజిని, నిర్మల, రజిత, పద్మ రమ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు



నవతెలంగాణ-సంగెం.

ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును టీజీరెడ్‌కో ప్రకటన జారీచేసింది. మంగళవారం శాంతి మండల సమాఖ్యలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ సమీక్ష సమావేశంలో ఈప్రకటన చేశారు. ఈసంఘాల ద్వారా పీఎం-కుసుమ్ పథకంలో భాగంగా వెయ్యి మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం గల సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రభుత్వ స్థలాలను ఈసంఘాలకు లీజుకు ఇస్తారు. రైతులు సొంతంగా లేక ఏదైనా సహకార-స్వయం సహాయక సంఘం, కంపెనీ భాగస్వామ్యంతో పొలాల్లో సౌర విద్యుత్‌కేంద్రాల(సోలార్ ప్లాంట్లు) ఏర్పాటుకు అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి కిసాన్ ఊర్జ సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్' (పీఎం కుసుమ్) కింద పొలం గట్లపై లేదా బీడు భూముల్లో ఈ కేంద్రాల ఏర్పాటుతో రైతులకు అదనంగా ఆదాయం వస్తుందన్నారు. పాల ఉత్పత్తి దారుల సొసైటీ ఏర్పాటు సర్వే, టెక్స్ టైల్స్ పార్క్ నిరుద్యోగ యువతీ యువకుల సర్వే, కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు, కొత్త స్వయం సహాయ సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఎంటర్‌ప్రైజెస్ ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేసి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్యదేవి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్యా దేవి , డీఎం రేడికో మహేందర్ రెడ్డి, టీజీఎస్ పీడీసీ ఎల్.భిక్షపతి, అదనపు గ్రామీణావృద్ధి అధికారి రేణుకాదేవి, డీపీఎంలు సరిత, భవాని, ఏపీఎం డి.కిషన్, శాంతి మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణి, రాజమణి, సీసీలు సురేశ్, కుమారస్వామి, రాజయ్య, ఎలియా, కృష్ణమూర్తి, సిబ్బంది కృష్ణ, సుజాత, శివరాజు, లావణ్య, వీవోఏలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ పీఎంపీ వైద్య సేవలను ప్రభుత్వం గుర్తించాలి

### 19న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నల్లబెల్లి



గ్రామీణ ప్రాంతాలలో సేవా ధృక్పథంతో ప్రథమ చికిత్సలో భాగ ంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజా సేవకు అంకితమైన ఆర్ఎంపీ, పీ ఎంపీ వైద్య సేవలను ప్రభుత్వం గురి ్తంచాలని. గ్రామీణ ప్రాంత వైద్యులపై దాడులను నిరసిస్తూ డిసెంబర్ 19న చలో హైదరాబాద్ మహా గర్జన ను విజయవంతం చేయాలని ఆర్ఎంపీ, పీఎంపీ డివిజన్ అధ్యక్షుడు తాడబోయిన స్వామినాథన్ అన్నారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో ఆర్ఎంపీ, పీఎంపీ మండల అధ్యక్షుడు ఊట్కూరి చక్రపాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా స్వామినాథన్ పాల్గొని మాట్లాడారు. వందల సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజాసేవే పరమావధిగా ప్రథమ చికిత్స పేరుతో వైద్యాన్ని నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వైద్యులపై ఇటీవల ఎన్ఎంసీ అధికారుల ఆదేశాల మేరకు టీజీఎంసీ అధికారులు దాడులు నిర్వహించి ఆర్ఎంపీలపై కేసులు నమోదు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు నిలిపివేయడంతో పాటు సేవలను గుర్తించి ప్రభుత్వం ద్వారా వైద్యం అందించే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజు, కోశాధికారి శుభానుద్దీన్, డివిజన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జీపీలలో పోలింగ్ కేంద్రాల వివరాల ప్రచురణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఆయా గ్రామాలకు సంబంధించిన 33 గ్రామ పంచాయతీలకు పోలింగ్ స్టేషన్ల వివరాలను మంగళవారం ఫైనల్ కాపీని మండల ప్రజా పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డులో ప్రచురించడం జరిగిందని ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో ప్రచురించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీఓ పాక శ్రీనివాసులు, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్ కుమార్, సీనియర్ సహాయకులు, టైపిస్ట్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధికార ప్రతినిధిగా కందగట్ల నరహరి ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-సంగెం



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సికింద్రాబాద్‌లోని హరిహర భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నామాల అశోక్ మెజిస్ట్రేట్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వాకాటి రాజ్‌కుమార్ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలానికి చెందిన కందగట్ల నరహరి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధికి చిత్త శుద్ధితో, పూర్తి సామర్థ్యంతో నావిధులు, బాధ్యతలను నిర్వహిస్తానన్నారు. ఈకార్యక్రమంలో నామాల అశోక్, మెజిస్ట్రేట్, వాకాటి రాజుకుమార్, మాజీ అఖిల భారత పద్మశాలి అధ్యక్షులు ఈగ మల్లేశం, వరంగల్ జిల్లా అధ్యక్షులు బాల్నే శరత్ బాబు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కొంతం వేణుగోపాల్, అనుమాండ్ల జనార్దన్ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శులు, బిట్ల రామకృష్ణ, బూర ప్రకాష్ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ..

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలో రైతులకు అవసరమైన యూరియా నిల్వలు ఉన్నప్పటికీ కొందరు ఎరువుల షాపుల యజమానులు కృత్రిమ కొరత ఏర్పరుస్తూ ఇతర మందులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని రైతులకు యూరియా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రైతులు అనేక రకాల పంటలకు ఉపయోగించే యూరియా ఎప్పటికప్పుడు అందించే విధంగా చూడాలని అధికారులను రైతులు కోరారు. వ్యవసాయ శాఖాధికారులు మంగళవారం మండల కేంద్రంలోని కాజా మైనుద్దీన్ ఫర్టిలైజర్, కర్ర మల్లారెడ్డి ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ సెంటర్‌లను సందర్శించి తనిఖీ నిర్వహించారు. యూరియా సరఫరా, నెలవారి సరఫరా ప్రణాళిక ఆధారంగా కేటాయించబడుతుందని, రైతులు అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేసి వాడాలని సహాయ వ్యవసాయ అధికారి కె.దామోదర్ రెడ్డి అన్నారు. యూరియాను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించిన ఇతర లింకులు పెట్టి అమ్మిన వ్యాపారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నల్లబెల్లి క్లస్టర్ వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఇతర షాపుల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్

నవతెలంగాణ- చెన్నారావుపేట



పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అక్కల్‌చెడలో నిర్వహించిన ఇంది రమ్మ ఇండ్ల ఆన్‌లైన్ సర్వే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీ హామీల్లో భాగంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని, రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు లావుడ్యా వెంకన్న, నాయకులు బోనగిరి సారయ్య, బాధవత్ పెద్ద వీరు, భూక్య సురేష్ ముత్యం భద్రయ్య, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆకుల అశోక్, మాలోత్ బీమా పూల్ సింగ్, కక్కెర్ల మధు, ఒంటరి బాబు, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బేస్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట



బేస్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. మంగళవారం వరంగల్ ఓ సిటీ చింతల్ గ్రౌండ్ లో జరిగిన జిల్లాస్థాయి బేస్ బాల్ పోటీలలో మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులు డి అక్షిత, డి.జశ్వంత్‌లు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ బేస్‌బాల్ పోటీలు ఈ నెల 18, నుండి 21 వరకు హైదరాబాద్, గచ్చిబౌలిలో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్, సీహెచ్.మాధవి, ఎల్.మొగిలి, జి.సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

## రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

**నవతెలంగాణ-దామెర**

దామెర మండలంలోని రైతులు యాసంగి వరిసాగు చేయుచున్నవారు వరి విత్తనాలు జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా 12 కింటన్ల ఆర్ ఎన్ఆర్-15048, తెలంగాణ సోనా వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి ఆళ్లే రాకేష్ తెలిపారు. 15 కిలోల బ్యాగుకు రూ. 400 లు ఉంటుందని కావాల్సిన రైతులు ఏఈఓను సంప్రదించాలని కోరారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి : డీవైఎఫ్ఐ

**నవతెలంగాణ-శాయంపేట**



మండల కేంద్రం నుండి ఆత్మకూరుకు వెళ్లే ప్రధాన రహదారి వెంట సైడ్‌డ్రైనేజీ కాలువ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుందని అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీకాలువ నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్‌చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం శాయంపేటలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రోడ్డునిర్మించి సంవత్సరం గడిచినా పాలకులు, అధికారులకు డ్రైనేజీలు నిర్మించాలనే ఆలోచన లేకపోవడంతో ప్ర జలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇళ్లలోనుండి వచ్చే వ్యర్థపు, మురికి నీరు రోడ్డుపైనే ప్రవహించడం వల్ల దోమలు, ఈగలు ఇండ్లలోకి రావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. అపరిశుభ్రతకు అడ్రస్‌గా, నిత్యం రోడ్డుపై నీరు వెళ్తుండడంతో పాకురు ఏర్పడి ద్విచక్రవాహనాలు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వర్షాకాలం వస్తే ఇళ్లలోకి నీరు చేరడం, ఇళ్లముందు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయని, సమస్య పై స్పందించి డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు.

కాలనీ వాసులకు కనీసం తాగు నీరు లేకపోవడం దౌర్భాగ్యమని ,అసలు ఈ ప్రాంతానికి మిషన్ భగీరథ పైపు లైన్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరులేక బావి నీరు నేరుగా తాగడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లెబోయిన అఖి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ లు పాల్గొన్నారు.

## స్పీడు బ్రేకర్ తొలగిస్తాం : ఎంపీడీవో

**నవతెలంగాణ-కమలాపూర్**



పరకాల హుజురాబాద్ ప్రధాన రహదారిపై సబ్ స్టేషన్ వద్ద ప్రమాదాలు జరుగుతున్న గూడూరు క్రాస్ స్థలాన్ని ఎంపీడీవో బాబు, సిఐ హరికృష్ణ స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. గత కొన్ని రోజులుగా వరుసగా ప్రమాదాలు జరుగుతున్న గూడురు క్రాస్ స్పీడ్ బ్రేకర్ స్థలాన్ని అధికారులు పరిశీలించారు. గూడూరు క్రాస్ స్పీడ్ బ్రేకర్ వద్ద అనేకమంది అదుపుతప్పి గాయాల పాలవుతుండడంతో ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో అధికారులు ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడారు. కొన్నిరోజుల్లో సమస్యను పరిష్కారం చేస్తామని తెలిపారు. గూడూరు క్రాస్ స్పీడ్ బ్రేకర్ సమస్యను అధికారులు పరిష్కరిస్తామనడంతో మండల ప్రజలు హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఈవో ర మణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మాట్ల రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

**నవతెలంగాణ-శాయంపేట**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని పరకాల ఏఎంసి వైస్‌చైర్మన్ మారపల్లి రవీందర్ అన్నారు. శాయంపేట గ్రామంలోని దళిత కాలనీలో ప్రభుత్వం పంచాయతీ కా ర్యదర్శులతో చేపడుతున్న ఆన్‌లైన్‌సర్వేను మంగళవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోగా జాబితా ఆధారంగా అధికారులు ఇంటింటికి వెళ్లి ఆన్లైన్ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల రవిపాల్, మండల నాయకులు మారపల్లి క ట్టయ్య, వరదరాజు, రాజేందర్, రంగు బాబు, పరమేశం, ప్రకాశం పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

**నవతెలంగాణ-హసన్‌పర్తి**



అటికం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హసన్‌పర్తి మండలం భీమారంలో కబడ్డీ క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా అటికం ఫౌండేషన్ చైర్మన్, హసన్‌పర్తి కబడ్డీ అసోసియేషన్ జోనల్ చైర్మన్ అటికంరవీందర్ మాట్లాడుతూ పరకాలలో జరుగుతున్న సీఎంకప్ క్రీడల్లో పాల్గొన్న కబడ్డీ క్రీడాకారులైన బాల బాలికలకు ఉచితంగా టీషర్ట్స్ అందజేసినట్టు తెలిపారు. ఈ క్రీడాల్లో హసన్‌పర్తి జోనల్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ ప్లేయర్ చెట్లపల్లి లింగమూర్తి,నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్, సంగాల విక్టరీబాబు, కొండపాలకల దేవరరాజ్,గుంజ సాయికుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పంటల క్షేత్రస్థాయి సందర్శన

**నవతెలంగాణ-నడికూడ**



మండల కేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్, ఉద్యాన వన శాఖ అధికారి తాడూరి మధులికలు మండల కేంద్రంలోని మిరప, మొక్కజొన్న, ఆయిల్‌ఫామ్ పంటలను అలాగే వరి పంట, నర్సరీలను క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఇందులో భాగంగావరి, మిరప, మొక్కజొన్న, పంటల లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ నెల 19 న గురువారం మండలం కేంద్రంలోని రైతువేదికలో మిర్చి రైతులకు శాస్త్రవేత్తలచే వ్యవసాయ ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఉంటుం దని, రైతులందరూ ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి జె. ప్రశాంత్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ గర్భాధారణతో మేలుజాతి ఆడ దూడలవృద్ధి

**నవతెలంగాణ-శాయంపేట**

పశువులు ఎదకు వచ్చినప్పుడు లింగ నిర్ధారిత వీర్యంతో కత్రిమ గర్భాధారణ చేయడం ద్వారా మేలు జాతి ఆడ దూడలు వద్ధి చెందుతాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. జిల్లా పశుగణాభివద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ రైతులు గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలన్నారు. దూడలకు నట్టల నివారణ మందులను తాగించడం వల్ల మరణాల శాతాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. పశువులకు గర్భాదారణ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ నూకల ప్రకాశ్ రెడ్డి, గోపాల మిత్రలు కళ్లెపు సుదర్శన్, మధుకర్, సుమన్, సతీష్, రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు, ఇల్లు ఇవ్వాలి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**




రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలైన అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు పక్కాఇళ్ల నిర్మాణం కోసం కృషిచేస్తామని సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయకపోవడం సరైంది కాదని సీపీఐ జిల్లా కార్యదర్శి. కర్రె బిక్షపతి అన్నారు. ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు పక్క ఇల్లు నిర్మాణం కోసం డబ్బులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ హనుమకొండ మండల కౌన్సిల్ సమావేశం కండె నరసయ్య అధ్యక్షతన జరిగినది ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి. కర్రె బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పునర్ విభజన హామీలను అమలు చేయక ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. నగరంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ సిపిఐ మండల కార్యదర్శి యషబోయిన శ్రీనివాస్, కర్రే లక్ష్మణ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టపాక రవి ,సుదర్శన్.ప్రభాకర్అరుణతదితరులు పాల్గొన్నారు.

## కొత్తమెను అమలులో సమస్యలు పరిష్కరించాలి : టీఎన్‌జీవోస్

**నవతెలంగాణ-సుబేదారి**



సంక్షేమ వసతిగృహాల్లో కొత్త మెనూ అమలుకు టీఎన్‌జీఓస్ నాయకులు ఇంచార్జి కలెక్టర్ సత్య శారదకు వినతి పత్రం సమర్పించారు. హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో సంక్షేమ వసతి గహాల వార్డెన్లు జిల్లా కలెక్టర్ సత్య శారదకు సంక్షేమ వసతిగృహాల్లో కొత్తమెను అమలులో ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్న లక్షలాదిబడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో కూడిన ఆహార పదార్థాలు అందించాలనే దృఢ సంకల్పంతో అమలులోకి తెచ్చిన కొత్తమెను పట్ల మేము అందరం హర్షిస్తున్నామని కొత్త మెనూ అమలులో ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ వినతిపత్రాన్ని కలెక్టర్ ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలోబైరి సోమయ్యపుల్లూరు వేణు గోపాల్ పనికెల రాజేష్, శ్యామ్ సుందర్, రాము నాయక్, కృష్ణ, శంకరయ్య, రజిత, దుర్గయ్య, భరత్, ప్రణయ్, పృథ్వి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన




- అరెస్టులతో కార్మికుల పోరాటాన్ని అణచలేరు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- సీఎం హామీలు అమలు చేయాల్సిందే : రజిత
- శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ నిడిగొండ రజిత

**నవతెలంగాణ-సుబేదారి**

మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యా హ్న భోజన వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రెండో రోజు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ క్రమంలో వంటావార్పుకు సిద్ధమైన కార్మికులను సుబేదారి సీఐ తన సిబ్బందితో వచ్చి అరెస్టుచేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ మా సమస్యలను పరిష్కరించాలి, ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి, అంటూ కలెక్టరేట్ నుండి సుబేదారి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా కార్మికులు వెళ్లారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ నిడిగొండ రజిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వేతనాలు పెంచకుండా అరెస్టులతోటి కార్మికుల పోరాటాన్ని అణచలేరని ఈఅసెంబ్లీ సమావేశాల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం పెంచాలని వారు డిమాండ్ చేశారు. అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సంవత్సరానికి నాలుగు జతల యూనిఫాంలు అందించాలని మెనూ చార్జీలను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పేద బడుగు బలహీన వర్గాల కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అప్పులు తీసుకువచ్చి వంటచేసి పెడుతున్న ప్రభుత్వము సకాలంలో బకాయిలు చెల్లించడం లేదని తక్షణమే పెండింగ్ బకాయిలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

అనంతరం సాయంత్రం 5 గంటలకు వ్యక్తిగత పూచికత్తుపై అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి.సమ్మక్క, జి.శాంత, రాధా, శ్రీలత, మంజుల, కవిత, కొమురమ్మ, ప్రేమలత, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- ఈనెల 21న ఛలో హైదరాబాద్ జయప్రదం చేయాలి
- సీఐటీయ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు 26000/- కనీస వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు అప్రాన్స్ పిపి కిట్స్, చెప్పులు ,నూనెలు సబ్బులు,ఇతర రక్షణ పరికరాలు ఇవ్వాలని, మేడారం జాతరలో పనిచేసిన మున్సిపల్ కార్మికులకు డబ్బులు వెంటనే ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన యూనిఫామ్స్ కుట్టుకూలీ డబ్బులు వెంటనే ఇవ్వాలని, అనారోగ్యంతో ఉన్న కార్మికుల స్థానంలో అదే కుటుంబానికి చెందిన వారిని కమిటీలతో నిమిత్తం లేకుండా రీప్లేస్ చేయాలని, మున్సిపల్ ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తూ డిసెంబర్ 21న మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య, కాజీపేట మండల కార్యదర్శి ఎర్ర నరేష్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఐదు గంటలకి, కాజీపేటలోని మెయిన్ రోడ్ వన్, 62, 63, 47 మున్సిపల్ డివిజన్లో మున్సిపల్ కార్మికులతో ఈ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు అరికిళ్ళ వెంకన్న, సుశీల్, రవీందర్, అనుదీప్, మంద అనిల్, సుధాకర్, భాస్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం




- గురుకుల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురుకులం ముందు ధర్నా

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హనుమకొండ నగరంలోని కేయూ పోలీస్ స్టేషన్ పక్కన పలివేల్పుల రోడ్డులో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమశాఖ గురుకులంలో విద్యార్థుల సమస్యలను తెలుసుకుందామని వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులు అడ్డుకున్న అక్కడి గురుకుల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుకులాలను సందర్శించే క్రమంలో ఆ గురుకుల ప్రిన్సిపాల్ ఎస్ఎఫ్ఐ నాయకులను రాకుండా అడ్డుకున్నారన్నారు. వారికి వ్యతిరేకంగా గురుకులం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో గురుకులాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చనిపోతున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గురుకుల ప్రిన్సిపాల్స్ పట్టించుకోవడం లేదన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈమధ్యకాలంలో మృతిచెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

అలాగే గురుకుల ప్రిన్సిపాల్స్ అధికారులు నిర్లక్ష్యం కూడా విద్యార్థుల మతికి కారణమన్నారు. వెంటనే రాష్ట్రంలో ఉన్నటువంటి గురుకుల విద్యార్థుల సమస్యలను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్ర కేంద్రంలో పెద్దఎత్తున ఉద్యమ నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు అధికారు లను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయి, కిరణ్,అజయ్, అభిషేక్, సందీప్ మల్లేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల తరపున కొట్లాడుతూ అండగా ఉంటా : దాస్యం

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**



కాజీపేట రైల్వే స్టేషన్ కమ్యూనిటీ హాల్ నందు మంగళవారం నిర్వహించిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్ల వార్షికోత్సవ కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు అండగా ఉంటానని సాయంచేయడం తనకు తన తల్లి దండ్రులు నేర్పిన గుణం అన్నారు. అంబేద్కర్ మహనీయులు చెప్పినట్టు నిజాన్ని నిత్యం ప్రచారంలో ఉంచాలని అన్నారు. రైల్వేరిటైర్డ్ ఉద్యోగులకు తన 15 ఏళ్ల ప్రజాప్రతినిధి కాలంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేశానన్నారు. తనపై కావాలనే రిటైర్డ్ ఉద్యోగుల ఆఫీసు విషయంలో అసత్య ప్రచారాలు చేశారన్నారు. కేసులు పెడితే వెనకాడను భయపడనని పోరాడుతానునని తెలిపారు. రిటైర్డ్ఉద్యోగుల సాధక బాధకాలు తెలుసని అందుకే నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ఆఫీసు , మౌలిక వసతులు కల్పించేందుకు ప్రయత్నించాను అని తెలిపారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల తరఫున పోరాడాతానన్నారు.

## పెన్షనర్ల సంక్షేమంపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి

**టీఎస్‌జీఆర్‌ఈఏ రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్**



**నవతెలంగాణ-నయీంనగర్**

పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టీఎస్‌జీఆర్‌ఈఏ) రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్ అన్నారు. హనుమకొండశాఖ ఆధ్వర్యంలో రాంనగర్‌లో యూనిట్ అధ్యక్షులు మాదిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసమావేశంలో అతిథులుగా డాక్టర్ ఎం.రామకృష్ణారెడ్డి హృద్రోగ నిపుణులు, రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి, హన్మకొండ ట్రెజరీ అధికారి ఆకవరం శ్రీనివాసకుమార్, ఏటిఓలు శ్రీనివాసరెడ్డి, అన్వర్‌హుస్సేన్, టీఎస్‌జీఆర్‌ఈఏ హన్మకొండ గౌరవాధ్యక్షులు ప్రొఫెసర్ వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షులు కుందూరు గోపాల్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు విజయలక్ష్మి, జిల్లా యూనిట్ బాధ్యులు కందుల సంజీవరెడ్డి, నయీం, నారాయణరావు, నర్సింహచారి, విద్యాసాగర్, రాజశేఖరయ్య, బ్లూచిప్ మేనేజర్ రఘుపతి, హన్మకొండ యూనిట్ ప్రాథమిక సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్ మాట్లాడుతూ పెన్షనర్లకు డీఆర్‌లు విడుదల చేయడంలో, పీఆర్‌సీ ప్రకటించడంలో, నగదు రహిత వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సంఘాలతో ముఖ్యమంత్రి వెంటనే సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని తీరుకు జనవరి 2వ వారంలో పోరాటాలు నిర్వహించక తప్పదని, అందుకు పెన్షనర్లంతా సంసి ద్ధులుగా ఉండాలన్నారు. ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లైన పెన్షనర్లు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. హన్మకొండ ట్రెజరీ జిల్లా అధికారి శ్రీనివాస కుమార్‌మాట్లాడుతూ నకారా పోరాడి, సుప్రీంకోర్టు ద్వారా పెన్షనర్లకు సాధించిన ప్రయోజనాలు కనుక లేకుంటే, ప్రస్తుత పరిస్థితుల్లో పెన్షనర్ల బ్రతుకులు దారుణంగా ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు కుందూరు గోపాల్ రెడ్డి, సహాధ్యక్షులు నయీమొద్దీన్, రాజయ్య, హన్మకొండ యూనిట్ ప్రధాన కార్యదర్శి కందుల సంజీవరెడ్డి ప్రసంగించారు. అతిథులను, పెన్షనర్లందరిని బ్లూచిప్ మేనేజర్ శ్రీ రఘుపతి, సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## దర్గ్యానాయక్‌కు సీపీఐ(ఎం) నేతల ఘన నివాళి



**నవతెలంగాణ నయీంనగర్**

తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధుడు కామ్రేడ్ జాటోతు దర్గ్యానాయక్ (107) మృతిచెందగా మంగళవారం సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకుల సారంపల్లి వాసుదేవ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, వంకుడోతు వీరన్నలు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ-నడికూడ**



హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు మంగళవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లు ఒకటి, రెండు, మూడు, నాలుగు సెంటర్లను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్, నడికూడ మండల తహసిల్దార్ గుండాల నాగరాజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వంట చేసే ప్రదేశాన్ని, వంట పాత్రలను, విద్యార్థులకు అందజేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అంగన్వాడిసెంటర్‌లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కె.శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు పి.సరిత, కోడెపాక సుప్రియ, బి.రజిని కుమారి, ఎం. లక్ష్మీ, ఆయాలు రాధ, వనజ, ముత్యాల రమ, గర్భిణీలు, పిల్లలు ఉన్నారు.

## అంధకారంలో గాంధీ చౌక్

**నవతెలంగాణ-శాయంపేట**

శాయంపేట గాంధీ చౌక్ ఏరియాలో హైమాస్ లైట్లు పనిచేయకపోవడంతో ఆ ప్రాంతం చీకటి మయంగా మారింది. అదే ఏరియాలో సెంట్రల్ లైటింగ్ స్టాండ్స్ రెండు ఏర్పాటు చేసి హైమాస్ లైట్లు ఏర్పాటు చేయగా కొద్దిరోజుల పాటు వెలుగులు చిమ్మాయి. శాయంపేటలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసిన స్తంభాలను ఊపుతుండడంతో లైట్లు కిందపడిపోయాయి. గ్రంథాలయం ప్రాంతంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌కు హైమాస్‌లైట్లు ఉన్నప్పటికీ వెలగడం లేదు. దీంతో ఆ ప్రాంతంలో రాత్రి సమయంలో వెళ్తురు లేక చీకటిలో నడుచుకుంటూ వెళ్లి వద్ధులు, చిన్నారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హైమాస్ లైట్లు వెలిగేలా చూడాలని, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని కోరుతున్నారు.

## చలి తీవ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- డీఎంహెచ్‌ఓ అప్పయ్య

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



పెరుగుతున్న చలితో వృద్ధులు, చిన్నపిల్లలకు ఇబ్బందుల ఏర్పడే అవకాశముందని హనుమకొండ డీఎంహెచ్ఓ అప్పయ్య సూచించారు. ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగడంతో అనారోగ్య సమస్యలుతలెత్తుతాయన్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు,జ్వరం, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. బయటికి వెళ్ళేటప్పుడు ప్రజలు తగుజాగ్రతలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక

**నవతెలంగాణ-పాలకుర్తి**



వాలీబాల్ క్రీడారంగంలో ప్రతిభ కనబరుస్తున్న పాలకుర్తి మండల క్రీడాకారులు రాష్ట్రస్థాయి సీఎంకప్‌కు ఎంపికయ్యారు. ఇటీవలే జరిగిన మండల స్థాయి పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్యి పోటీల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గూడూరు క్రీడాకారులు మందవాసు, మునిగే బన్నీలు ఎంపికయ్యారని గ్రామస్తులు మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎంకప్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను గ్రామస్తులు అభినందించారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీలో ఐదుగురికి చోటు

**నవతెలంగాణ-శాయంపేట**

శాయంపేట మండలానికి చెందిన మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి, కో ఆప్షన్ సభ్యులు కి పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది. హైదరాబాదులోని హరిహర కళాభవన్ లో మంగళవారం పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం లో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ రాష్ట్ర పద్మశాలి భవన నిర్మాణ ఇన్చార్జిగా, మాజీ సర్పంచులు కందగట్ల రవి, సామల మధుసూదన్లను రాష్ట్ర కార్యదర్శులుగా, మాజీ ఎంపిటిసి వావిలాల వేణుగోపాల ప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు గుర్రం అశోకును ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజకుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డీబీఎఫ్ మండల మహిళా అధ్యక్షురాలిగా రాధ

**నవతెలంగాణ-హసన్‌పర్తి**



దళిత బహుజన ఫ్రంట్ మండల మహిళా అధ్యక్షురాలిగా సీతంపేటకు చెందిన బౌతు రాధ నియమితులయ్యారు. ఈ మేరకు డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, కార్యదర్శులు మేకల అనిత, చుంచు నరేష్ మంగళవారం రాధ కు నియామక పత్రాన్ని అందజేశారు .

## హమాలీ కూలీలను ఆదుకోవాలి

**నవతెలంగాణ-సుబేదారి**

పరకాల వ్యవసాయ మార్కెట్‌లో బియ్యం పిడిఎస్ బియ్యం కొనసాగించి హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కు రాజుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏఐటీయూసీ హనుమకొండ జిల్లాసమితి ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ మార్కెట్ లో హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో లంక దాసరి అశోక్, కే.శంకర్, కే.యాదగిరి, ఆర్.రాజయ్య, మోరే రవి, సీ.కుమారస్వామి, జే.పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతుకు అండగా జయశంకర్‌ఫౌండేషన్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలోని మంజునాయక్ తండాకు చెందిన బానోత్ చందన, ఆమె భర్త భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో సాగులో నష్టం వాటిల్లడంతో మనస్థాపానికి గురైన చందన గడ్డిమందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మంగళవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాంబరాతి పోషన్న, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, జిల్లా కన్వీనర్, బోనాల మధు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వాలీబాల్‌లో పడిగాపూర్ యువకుని ప్రతిభ



నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పడిగాపూర్ గ్రామానికి చెందిన గొంది వసంత్ అనే యువకుడు రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో సౌత్ జోన్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కాకతీయ ఎస్సార్ యూనివర్సిటీ వాలీబాల్ జట్టులో ఇద్దరికీ చోటు లభించింది. ఆ వాలీబాల్ జట్టులో పడిగాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి గొంది వసంత్ యువకుడు ఆడుతుండగా ఎస్సార్ యూనివర్సిటీ తరఫున వాలీబాల్ జట్టుకు కన్నబోయిన సతీష్ జట్టు కోచ్గా వ్యవహరిస్తూన్నాడు. ఈ సందర్భంగా ఆయన యనివర్సిటీ విద్యార్థులు గ్రామస్తులు ఆదివాసీ సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు వారికి అభినందనలు తెలిపారు.



## కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### బాలికల హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల

గురుకుల హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కామన్ డైట్ మెనూ పక్కాగా అమలుపరచాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ బాలుర వసతి ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ పాఠశాల ప్రిన్సిపాల్ తో కలిసి కళాశాల పాఠశాల లోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో అందిస్తున్న వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గది, స్టోర్ రూం,డైనింగ్ హాల్ లను, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీ లు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే కామన్ డైట్ అమలు చేస్తున్నదని, రోజు వారి అందించే డైట్ వివరాలు ఫ్లెక్సీని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని కోరారు.పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయని చదును చెయ్యించాలని ప్రిన్సిపల్ కోరగా చదును చేసేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఏదైనా లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల మారుపేర్ల సమస్యను పరిష్కరించాలి

### - కార్మిక సమస్యలపై సంతకాల సేకరణ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి కార్మికులు మారుపేర్ల సమస్యతో అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని, అట్టి సమస్యను యాజమాన్యం, ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీఈయు-సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-6 గని ఆవరణలో కార్మిక సమస్యలపై సంతకాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో, సింగరేణి ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో మారుపేర్లను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన నాయకులు ఆ ఊసే మరిచారని, ఇది కార్మిక ద్రోహం అని దుయ్యబట్టారు. కార్మికుల సొంతింటి కలలో భాగంగా ఇంటి స్థలం, 30లక్షల వడ్డీ లేని రుణం, కొత్త క్వార్ట ర్లు కార్మికుల పేరున రిజిస్టర్ చేయడం చేయాలని, పెర్క్స్‌పై ఐటీ మాఫీ చేయా లనే కార్మిక డిమాండ్లపై గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మిక పక్షాన పోరాడాలని, సిఐటియు పోరాటానికి కార్మికులు అండగా నిలవాలని కోరారు.



## హత్య కేసులో ఐదుగురు నిందితుల అరెస్టు

### భూవివాదమే కారణం..బంధువులే హంతకులు

### కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. దేవరాంపల్లి గ్రామంలో మారుపాక సారయ్య (50)ను ఈ నెల 14న అదే గ్రామానికి చెందిన మృతుడి బంధువులు హత్య చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లోనే హత్య కేసును కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్ఐ అభినవ్ నేతత్వంలో ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మారుపాక సమ్మయ్య, మారుపాక అంజి, మూడో వ్యక్తి మైనర్, మారుపాక లక్ష్మి, మారుపాక స్వప్నను అరెస్టు చేసినట్లు తెలిపారు. భూ వివాదంలో నిందితులు పథకం ప్రకారం మృతుడి కుటుంబ సభ్యులను చంపాలని గొడ్డలితో విచక్షణా రహితంగా దాడి చేసి పారి పోయినట్లు తెలిపారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో బెగ్లూరు గ్రామానికి చెందిన పొట్లపెల్లి మదనయ్య (45) తమ్ముడైన పొట్లపెల్లి రామచంద్రం మూడు నెలల క్రితం అనారోగ్య కారణాలతో చనిపోగా, అప్పటినుండి మధునయ్య తన తమ్ముడిని గుర్తు చేసుకుంటూ, అతను లేకుండా ఎలా జీవించాలంటూ బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇంటి వెనక పందిరికి ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య పొట్లపెల్లి మహేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని పాత ఇస్సిపేట, అంకుషాపూర్ అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ మల్లీశ్వరి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రిజిస్టర్స్, ఫుడ్ స్టాక్, ప్రీస్కూల్ యాక్టివిటీస్,పోషణ వాటికలను పరిశీలించారు.పిల్లలతో కలిసి భోజనం చేసి పౌష్టికాహారం పరిశుభ్రతలపై అంగన్వాడీ టీచర్స్, ఆయాలకు తగు సూచనలు చేశారు.

# విధుల్లో నిర్లక్ష్యం..!



మంత్రి హెచ్చరించినా.. మారని తీరు

రోగులను పట్టించుకొని సూపరింటెండెంట్ ?

100 పడకల ఆసుపత్రిలో అంత ఆయనే

ప్రైవేటు ఆస్పత్రికి తరలింపు...

సిబ్బందికి నిత్యం బెదిరింపులు..

అసంతప్తిలో జిల్లా ప్రజలు...



నవతెలంగాణ-భూపాలపల్లి

నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే సామెత మళ్లీ గుర్తొస్తుంది. రాష్ట్రంలో ప్రభుత్వాలు, పాలకులు నిత్యం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు. అందుకు నిదర్శనమే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరు స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సూప రింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నవీన్‌కుమార్ వైద్య వత్తిలో ఉండి నలుగురిని కాపాడాల్సిన వైద్యుడు అడ్డదారులు తొక్కుతున్నాడు. పెత్తనం చెలా యిస్తూ ముందుకు సాగు తున్నాడు. రాజకీయాలకు ఏమాత్రం తీసి పోకుండా తనదైన శైలిలో ప్రబుద్ధుడిలా నటిస్తూ ఆసుపత్రిని మొత్తం తన ఆధీనంలోకి తీసుకొని అంతా నేనే అన్నట్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు.

### మంత్రి హెచ్చరించినా..మారని తీరు

ఇటీవలే భూపాలపల్లి జిల్లా పర్యటనలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్‌బాబు సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్‌కుమార్ వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహదేవపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాధితులు మంత్రి శ్రీధర్‌బాబును చూసి తమ గోడును వెల్లబోసుకున్నారు. నాలుగు రోజులక్రితం తాము హాస్పిటల్‌కు వచ్చినప్పటికీ తమను పట్టించుకునే వారు లేరని, ఈ విషయంపై పట్టించుకోవాలని మంత్రికి విన్నవించారు. అప్పటికే డాక్టర్ నవీన్‌కుమార్ వ్యవహరిస్తున్న తీరుపై గుర్రుగా ఉన్న మంత్రి తీవ్రంగా మందలించారు. తీరు మార్చుకోవాలని హితవు పలికారు. పరిస్థితి ఇలాగే ఉంటే పని చేయడం కష్టమని చెప్పారు.

### ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలు వివిధ అనారోగ్యాలతో నమ్మి వస్తే డాక్టర్ నవీన్‌కుమార్ తన బంధువులకు సంబంధించిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ అనారోగ్య కారణాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు స్థానికంగా సరైన వైద్యం అందించకుండా గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు కార్పోరేట్ హాస్పిటల్‌కి రిఫర్ చేస్తుండటంతో పేదలు మానసికంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. పేదల అనారోగ్యాన్ని ఆసరా చేసుకుని ప్రయివేటు ఆస్పత్రికి తరలిస్తూ తనదైన శైలిలో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### సిబ్బందికి నిత్యం బెదిరింపులు..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసు పత్రిలో సూపరింటెండెంట్‌గా వ్యవహరి స్తున్న డాక్టర్ నవీన్ కుమార్ హాస్పిటల్ సిబ్బందిని తరచూ బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో ఎలాంటి సంఘటనలు జరిగినా బయటకి చెప్పొద్దని, సిబ్బందికి ఎలాంటి ఆపద వచ్చినా ఎవరికీ చెప్పకూడదు అని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఆసుపత్రిలో పని చేస్తున్న మహిళ సిబ్బందికి రాత్రి వేళలో డ్యూటీ ముగించుకొని వెళ్తున్న క్రమంలో అనేక ఇబ్బందులకు గురవు తున్నారు. ఇలాంటి సమస్యలను చెప్పిన ఏ మాత్రం పట్టించుకోకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అసంతప్తిలో జిల్లా ప్రజలు..

సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్‌కుమార్‌పై జిల్లా ప్రజలు కూడా అసంతప్తిగా ఉన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వైద్యుడు వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించకుండా నిర్లక్ష్యంగా వివరిస్తున్నాడని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇలాంటి విషయాల్లోకొంతమంది బాధితులు అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలున్నాయి.కొంతకాలం క్రితం మంథని నియోజకవర్గానికి చెందిన మహిళ పుట్టినప్పులతో బాధపడుతూ డెలివరీ నిమిత్తం ఆసుపత్రికి వచ్చింది. సమయం ఉందంటూ వైద్య అధికారులు కాలయాపన చేయడంతో బాత్రూంకు వెళ్లి అక్కడే ప్రసవించిన సంఘటన బాధాకరం. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన మహిళకు పక్కటెముకలు విరిగి ఆసుపత్రిలో చేరగా ఏమీ కాలేదు అంటూ డిశ్చార్జ్ చేశారు. ఎంతకు నొప్పి తగ్గకపోవడంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా రిపోర్టులు అన్ని చూసి ఎముకలు విరిగాయని వంద పడకల ఆసుపత్రి వైద్యులు తెలుసుకోలేనిస్థితిలో ఉన్నారా అంటూ అక్కడి వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా మోరంచపల్లిలో ఒక రోడ్డు ప్రమాదం జరగగా స్థానికంగా మహిళ పరిస్థితి విషమంగా మారింది. మహిళ కాలుకి గాయమై తీవ్రంగా రక్తస్రావం కాగా ప్రత్యక్షంగా అక్కడే ఉన్న డాక్టర్ నవీన్‌కుమార్ మాత్రం తను పని చేస్తున్న హాస్పిటల్‌కు తరలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కనీసం మానవ విలువలు కూడా పాటించలేదు. ఆస్పత్రిలో అనేక సంఘటనలు చాలా జరుగుతుండడంతో జిల్లా ప్రజల్లో అసంతప్తి నెలకుంది.

### సూపరింటెండెంట్‌ను తొలగించాలి



రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్ నవీన్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని గతంలోనే హైదరాబాదులో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వాణిని కలిసి ఫిర్యాదు చేశాను. జిల్లా ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకుండా తన సొంత స్వార్ధ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్న ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకొని తొలగించాలి. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే వైద్యాధికారిని స్థానికంగా నియమించాలి.

పిప్పాల రాజేందర్ (భూపాలపల్లి)

### డాక్టర్ నవీన్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి



జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి పరిస్థితి.కనీస మౌలిక వస్తువులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోగాలు నయం చేసుకోవడానికి 100పడకల ఆసుపత్రికి వెళ్తే తిరిగి రోగంతో వచ్చే పరిస్థితి ఉంది. దీనికి తోడు ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ ప్రజల పట్ల నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తున్నారు.ఆసుపత్రిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి సూపర్డెంట్ నవీన్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను ఉదతం చేస్తాం.

ఆత్మూరి శ్రీకాంత్ (డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి)

# ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతం

### రైతుల భూములు సిమెంట్ కంపనీ పాలు

### మంత్రి శ్రీధర్ బాబు తమ్మునికి వాటాలు

### 2008లో మంత్రి అనుచరుల పేరిట దొంగ పట్టాలు

### ఈ నెల 10న దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయింపు

### బదులుగా శ్రీనుబాబుకు సిమెంట్ కంపనీలో 50 శాతం వాటా

### బాధిత రైతులకు తిరిగి రిజిష్టేషన్ చేసే వరకు పోరాడుతాం

### మాజీ ఎమ్మెల్యే, మంథని బీఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్



నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీల భూములు అన్యకాంతం అవుతున్నాయని, తెలంగాణ రాష్ట్ర ఐటీ ఇండస్ట్రియల్ మంత్రి శ్రీధర్‌బాబు తన తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపనీలో వాటాల కోసం మారుమూల పలిమెల రైతుల భూములను లాక్కుంటున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం పలిమెల మండలంలోని బాధిత రైతులతో భూములను సందర్శించిన అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పలిమెల మండలంలోని బోడాయిగూడెం, పంకెన, పలిమెలకు సంబంధించిన సుమారు 300 మంది రైతులు తాత తండ్రుల నుండి కాస్తులో ఉండి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు శ్రీధర్‌బాబు అనుచరులైన వనం రాంచందర్‌రావు, చొప్పరి సదానందం, రొడ్డ బాపు, బండారి సదానందం, బొల్లెపల్లి వెంకటస్వామిగౌడ్, తాటి గోపాల్‌గౌడ్, పులి రాజేశం, తుల్సెగారి తిరుపతి పటేల్, పున్నం మధూకర్‌రెడ్డి, చల్లా జక్కిరెడ్డితో పాటు మరికొంత మంది పేరిట 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీధర్‌బాబు విప్‌గా ఉన్న సమయంలో 300 ఎకరాల వరకు మహ్మద్ కమాలుద్దీన్ అనే వ్యక్తి ద్వారా మంథని రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు గెలిచి పరిశ్రమల మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత తన అనుచరుల పేరిట ఉన్న భూములను సుమారు 200ఎకరాల వరకు ఈ నెల 10వ తేదీన దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కంపనీ పేరు మీదకు మార్పించారు. ప్రతిగా దక్కన్ సిమెంట్ కంపనీలో ఆయన సోదరుడు శ్రీనుబాబుకు 50శాతం వాటా ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. తన తమ్మునికి సిమెంట్ కంపనీలో వాటా కోసం ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను లాగేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే పలిమెల మరో లగచర్ల అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమల మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని ప్రజలు ఆశిస్తే ఉన్న భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఒక్క వ్యక్తి 2008లో 300 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేశాడని, అసలు ఆ భూములకు కమాలుద్దీన్ వారసుడకే కాదని మంత్రి శ్రీధర్‌బాబే విప్‌గా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగం ద్వారా సాగు చేసుకుంటున్న రైతులకు చెందాల్సిన సీలింగ్ భూములను తన అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడని, ఇప్పుడు మంత్రిగా తన అనుచరుల పేరిట ఉన్న భూములను దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయించి బదులుగా తన తమ్మునికి వాటాలు దక్కించుకున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం, మహదేవ్‌పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, లింగపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, నాయకులు అంకరి ప్రకాష్, శ్రీనివాస్, రాకేష్, కుమ్మరి సారయ్య, రాజబాబు పాల్గొన్నారు.

# స్వశక్తితోనే క్రీడలలో రాణించాలి

### ప్రతి ఒక్కరూ గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



నవతెలంగాణ-ములుగు

విద్యార్థులు గ్రామస్థాయి క్రీడల నుండి జాతీయస్థాయి క్రీడల వరకు ఎదగాలని, స్వశక్తితోనే క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు.మంగళవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా క్రీడల అధికారి తుల రవితో కలిసి సీఎం కప్-2024 జిల్లా స్థాయి క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కలెక్టర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో రాణించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి డబ్బే ప్రధానం కాదని ఆరోగ్యం ముఖ్యమని, క్రీడా నైపుణ్యం స్వంత శక్తితో వస్తుందని అన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి క్రీడలలో రాణించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా యంత్రాంగం మంచి గుర్తింపునిస్తుందని తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ, హ్యాండ్ బాల్, యోగా, కిక్ బాక్సింగ్ క్రీడల్లో పాల్గొంటున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్రీడాకారుల కోసం ఎంత ఖర్చయినా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, క్రీడాకారులు పదిమందికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్ర స్థాయికి వెళ్లలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ క్రీడాల వల్ల దేహదారుఢ్యం, క్రమశిక్షణ ఏర్పడుతుందను, ఈ క్రీడాలు అందరు ఉత్సాహంగా పాల్గొన్నరని, క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్లు కుంగి పోకుండా గెలుపు కై ముందుకు సాగాలన్నారు. సీఎం కప్ మన జిల్లాకి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్, ఎంపీడిఓ లు, పిటి లు, 9 మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు.




## తగ్గుతున్న ఉష్ణోగ్రతలు..పెరుగుతున్న చలి

### వణికి పోతున్న వద్దులు

### చలిమంటలతో వ్యవసాయ కూలీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

శీతాకాలం కావడం ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పడిపోతుండడం చలి విపరీతంగా పెరిగిపోతుండడంతో రైతులు, వ్యవసాయ కూలీలు, వద్దులు మహిళలు చలిని తట్టుకోలేక గజ గజ వణికి పోతున్నారు. వద్దులు, ఆస్తమా వ్యాధి గ్రస్తులు చలిప్రభావంతో ఆరోగ్యంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెల్లవారకముందే కల్లాపు చల్లి, గేదెల పాలు తీసే రైతులకు వ్యవసాయ కూలీలకు ఈ చలి వనుకు పుట్టిస్తుంది. రబీ వరి నాట్లు వేసే రైతులకు మహిళా కూలీలకు కూడా చలి పులిగా మారి భయపెడుతోంది.కొందరు వద్దులు చలికి తట్టుకోలేక హరి అంటున్నారు. ఒక వ్యవసాయ రంగమే కాకుండా చలి ప్రభావం పాడి పరిశ్రమపై కూడా పడింది. పాల దిగుబడి సగానికి తగ్గిపోయిందని, పశువైద్యాధికారిని సంప్రదిస్తే చలి ప్రభావం వల్ల కూడా పాల దిగుబడి తగ్గుతుందని తెలిపారు. చలికారణంగా రబీ వరి నాట్లు, వరి నారుమడులు సక్రమంగా పెరగడం లేదని రైతులు అభిప్రాయపడుతున్నారు. 20నుండి 22 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల చలి ప్రభావం పెరుగుతుందని ఈ వాతావరణం మరికొన్ని రోజులు ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటిస్తోంది. చలి ప్రభావం అధికంగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ సూచిస్తున్నారు.



## డీఈఓ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-మంగపేట

జిల్లా విద్యాశాఖాధికారి జి.పాణిని మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలతో పాటు మండలంలోని రాజుపేట జడ్పీ పాఠశాలను పాణిని తనికి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు పట్టీని, తరగతుల నిర్వాహనను పరిశీలించారు. కస్తూరిబాగాంధీ పాఠశాలలో వంటగదిని పాత్రల శుభ్రతను విద్యార్థులకు అందించే మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీలోపు 10వ తరగతి విద్యార్థులకు సెలబస్ పూర్తి చేసి పునః చరణ తరగతులు చేపట్టాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారి సందేహాలను నివృత్తి చేస్తూ మానసికంగా పరీక్షలకు సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పొదెం మేనక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com


## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ దర్మ్యానాయక్‌కు అశ్రు నివాళులు

- అంతిమయాత్రలో పాల్గొన్న అశేష జనం..
- ఘనంగా నివాళులర్పించిన ప్రజలు



**నవతెలంగాణ-జనగామ**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిలువెత్తు సాక్షిగా నిలిచిన పోరాటయోధుడు దర్మ్యా నాయక్‌కు ప్రజలు అశ్రునివాళులు అర్పించారు. 107 సంనాయక్వత్సరాల వరకు జీవించి మృతిచెందిన తెలంగాణ రైతన్న సాయుధ పోరాట యోధుడుకు తన స్వగ్రామమైన జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలం ధర్మాపురంలో జిల్లా ప్రజలు అంతిమ వీడుకోలు పలికారు. దర్మ్యానాయక్ భౌతిక కాయాన్ని చూసేందుకు సీపీఐ(ఎం) రాష్ట్ర, కేంద్ర నాయకత్వంతో పాటు పార్టీ శ్రేణులు, పాలకుర్తి, దేవరుప్పుల, స్టేషన్‌ఘన్‌పూర్, తొర్రూరు, జఫర్‌గడ్, మండలాలతో పాటు నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట భువనగిరి యాదాద్రి తదితర జిల్లాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఠానునాయక్‌తో పాటు తమ కుటుంబ సభ్యులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని విశ్వ రాక్షసుడు విసునూరి రామచంద్రారెడ్డి, బాపుదొరలాఆగడాలను అరికట్టేందుకు వీరోచితంగా పోరాడారు. అలాంటి త్యాగాల కుటుంబంలో జన్మించిన దర్మ్యానాయక్ ను చివరి చూపు చూసేందుకు ప్రజలు తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు. భౌతికకాయంపై పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆల్‌ఇండియా ప్రధానకార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ధర్మానాయక్, రైతు సంఘం రాష్ట్రనాయకులు శోభన్‌నాయక్, జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, పార్టీ శ్రేణులు ప్రజలు భౌతిక కాయం పై పుష్పగుచ్చం వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు భీమిరెడ్డి నరసింహారెడ్డి, నల్ల నరసింహులు, కాచం కృష్ణమూర్తి, ఏసిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరా జ్యం, ఎర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, గబ్బెట గోపాల్ రెడ్డితో గెరిల్లా దళాలలో పనిచేసిన గొప్ప యోధుడు దర్మ్యానాయక్ అని పలువురు కొనియాడారు. దర్మ్యా నాయక్ ఇంటి నుండి మొదలైన అంతిమయాత్ర ఆటపాటలు డప్పు సప్పులతో ముందుకు సాగింది. దర్మానాయక్, ఆయన సోదరుడు ఠానునాయక్, కుటుంబ సభ్యుల వీరోచిత తెలంగాణ రైతన్న సాయుధ పోరాట సంఘటనలు జోడించి పాటలు పాడారు. గిరిజన లంబాడీలు తమ వేషధారణలో ఆడుతూపాడుతూ అంతిమయాత్ర దర్మ్యానాయక్ వ్యవసాయ వద్దకు చేరుకుంది. ఆయన వ్యవసాయ వద్ద చివరి చూపు చూసుకొని గ్రామస్తులతోపాటు పార్టీ శ్రేణులు నాయకులు ప్రజలు ఘన నివాళులు అర్పించి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, ఇర్రి అహలియా, సీనియర్ నాయకులు ఎండి.దస్తగిరి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణ్ లింగం, పందిళ్ళ కళ్యాణి,పల్లేర్ల లలిత, పాము శ్రీ కాంత్, నాయకులు ధరావత్ మహేందర్, భూదాద్రి వెంకటేష్, డివైఎఫ్ఐ నాయ కులు పోతు కునూరి కనుకచారి, సుమ తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీకి తరలిన గ్రూప్-2 పరీక్ష పేపర్లు

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**నవతెలంగాణ-కలెక్టరేట్**

జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు సజావుగా జరిగాయని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాల యంలోని స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచిన ఓఎంఆర్ జవాబు పత్రాలను పోలీసుల పర్యవేక్షణలో ప్రభుత్వ వాహనంలోకి ఎక్కించి, సీల్ వేసి కట్టుదిట్టమైన భద్రతాచర్యల నడుమ అత్యంత జాగ్రత్తగా హైదరాబాద్ లోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపిరాం, ఏసీపీ పార్థసారథి, రీజనల్ కో-ఆర్డినేటర్ నర్సయ్య, టీజీపీఎస్సీ రూట్ అధికారులు, కలెక్టరేట్ ఏఓమన్సూర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల ముందస్తు అరెస్ట్



**నవతెలంగాణ-పాలకుర్తి రూరల్**

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాద్ ఇందిరాపార్కులో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు సిద్ధమైన జీపీ కార్మికులకు పాలకుర్తి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు కుక్కల సోమన్న, ఉపాధ్యక్షులు జరుపుల సురేందర్, సోషల్ మీడియా సభ్యులు గాదపాక పరంజ్యోతిలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు వారి ఐదునెలల పెండింగ్ వేతనాలు, మల్టీపర్పస్ విధానం రద్దు , జీవో నెం.60ను అమలు చేసి వారి హక్కుల సాధన కొరకు కృషి చేయాలని కోరుతూ మంగళవారం ఇందిరా పార్కు వద్ద ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎస్ఐ లింగారెడ్డి ఉదయమే అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. తమ న్యాయమైన హక్కుల సాధన కొరకు వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వం సరైన విధానం కాదని వారు తెలిపారు.

## ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి



**నవతెలంగాణ-కొడకండ్ల**

కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడిచినా గౌడలకు చేసిందేమి లేదని ఎన్నికల సమయంలో గౌడ్ లకు ప్రకటించిన మేనిఫెస్టోను వెంటనే అమలు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎలికట్టె విజయ్ కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ భవనంలో కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటమయ్య రక్షణ కిట్లు 2.18 లక్షల మంది కార్మికులు ఉండగా కేవలం 10వేల మంది కార్మికులకు మాత్రమే కాటమయ్య రక్షణ కిట్లు అందజేశారని మిగతా వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గౌడకల్లు గీత వృత్తిదారులకు రూ.1000 కోట్ల బడ్జెట్ ఈ అసెంబ్లీలోనే కేటాయించాలన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వార్ పాపన్నగౌడ్ పేరు గెజిట్‌నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, గిరగాని సమ్మయ్య గౌడ్, పట్టపురు సదయ్య గౌడ్, నాయకులు పులి ప్రభాకర్, శ్రీశైలం, దండంపెల్లి సోమయ్య, ఎరుకల సైదులు, పోడిశెట్టి వెంకన్న గౌడ్, బాలగని యాకయ్య గౌడ్, ప్రచార కార్యదర్శి కోలశేఖర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు బాండ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ మృతికి సంతాపం

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

చిల్పూర్ మండలం క్రిష్ణాజీగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సాదం సత్తయ్య (70) మరణించగా, మంగళవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెళ్లి క్రిష్ణారెడ్డి, నాయకులు ఇనుగాల నర్సింహరెడ్డి, పుట్ట బాపురెడ్డి, జనగాం యాదగిరి, బంగ్లా శ్రీను, కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, ఎడ్ల శ్రీను, రాజులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

### పద్మశాలీ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సోమనారాయణ

**జఫర్‌గడ్ :** సికింద్రాబాద్ లో మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో డాక్టర్ మామిడాల సోమనా రాయణను రాష్ట్రపద్మశాలి సంఘం సహిత కార్యదర్శిగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్ ప్రకటన విడుదల చేశారు. మండల కేంద్రానికి చెందిన మామిడాల డాక్టర్ సోమనారాయణను పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో ఏర్పడ్డ ఏకైక సంఘంలో బాధ్యతలు అప్పగించినందుకు ఆయన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## యాకయ్య కుటుంబానికి సీపీఐ(ఎం) నేత తమ్మినేని పరామర్శ



**నవతెలంగాణ-దేవరుప్పుల**

మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి మర్రిపెల్లి యాకయ్య ఇటీవల మృతి రోడ్డు ప్ర మాదంలో మృతిచెందగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం అ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా యాకన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు భార్య వీఆర్ఏ సంఘం సీఐటీయూ నాయకురాలు వాణి, కూమారుడు, కుమార్తె, యాకన్న అన్నకోడుకు 'నవతెలంగాణ' మండల రిపోర్టర్ మరిపెల్లి సతీష్‌లకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ తదితర నాయకులు ఉన్నారు.

## ప్రాధాన్యతా రంగాల రుణాల మంజూరుకు తోడ్పడాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివద్ధికి బ్యాంకులు తోడ్పాటునందించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ లతో (డీసీసీ/డీఎల్ఆర్సీ) అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ - అర్బన్, అర్బన్ లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024-25 సంవత్సరానికి లక్ష్యం రూ. 4569.48 కోట్లు కాగా, రెండవ త్రైమాసికానికి రూ. 2096.98 కోట్లతో 45.89 శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 52.55%, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 50.06%, ప్రాధాన్యత రంగాలకు 43.13% మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4045.87 కోట్లకు గాను 1745.13 కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.74 కోట్లు కాగా, రూ. 347.17 కోట్లతో 66.29 శాతంగా మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మహిళా శక్తి రుణాలు, రైతు రుణాల మంజూరులో అలసత్వం వహించరాదని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై బ్యాంకు సిబ్బంది, సీఎఫ్సీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి నిర్మాణానికి, మహిళా శక్తి లబ్ధిదారుల రుణాల మంజూరును మరింతగా పెంచాలన్నారు. ఎంఎస్ఎంఈ రుణాల మంజూరు, స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ లో ప్రత్యేక దష్టి సారించాలని, పౌల్ట్రీ, మిల్చ్ యానిమల్స్, మదర్‌యూనిట్‌ల ఏర్పాటుపై లబ్ధిదారుల్లో ఎక్కువ ఆవశ్యకత ఉందని, వాటి రుణాల మంజూరుకు, అదే విధంగా కొత్తగా ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయాల్లో, బ్యాంకు పరిసరాలు, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఇందిరా క్యాంటీన్ ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో డీఆర్డీఏ వసంత, ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, వివిధ విభాగాల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## 22న పట్టు రైతుల రాష్ట్ర సమ్మేళనం

**నవతెలంగాణ-జనగామ**

డిసెంబర్ 22వ తేదీన జరగనున్న పట్టు రైతుల రాష్ట్ర సమ్మేళనం ను జయప్రదం చేయాలని తెలంగాణ పట్టు రైతు సంఘం రాష్ట్ర బాధ్యులు మూడ్ శోభన్ పట్టు రైతులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మేళనంకు ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ దండ రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లాలో మంగళవారం పట్టు రైతులను నేరుగా కలిసి ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పట్టు రైతులు ఎదుర్కొనే సమస్యలపై చర్చించి భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు పోరాటాలు రూపొందించుకోవడం కోసం ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పట్టు రైతుల పెండింగ్ ఇన్సెంటివ్ తక్షణమే విడుదల చేయాలని, 100శాతం సబ్సిడీతో షెడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు పట్టుగుళ్లను విక్రయించిన వెంటనే వారిఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు. ప్రభుత్వమే పట్టు పురుగుల నాణ్యమైన గుడ్లను సబ్సిడీతో రైతులకు ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతులు శ్రీధర్‌గౌడ్, భూక్యా చందునాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ చదువుకు దూరంకానున్న పేద విద్యార్థులు

- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పరీక్ష ఫీజు కష్టాలు
- హాజరు శాతం పేరిట అడ్డుకుంటున్న ప్రిన్సిపాల్స్
- పేద విద్యార్థులకే నిబంధనలు వర్తింపు
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

**నవతెలంగాణ-జనగామ**

పేద విద్యార్థులకు ప్రభుత్వ చదివే భారంగా మారింది. హాజరు శాతం తక్కువ ఉందనే పేరిట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష ఫీజు చెల్లింపులను ప్రిన్సిపాల్ అడ్డుకుంటున్న పరిస్థితి ఉంది. కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో వర్తించని నిబంధనలు కేవలం పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే వర్తింప చేస్తున్నారనే ఆందోళన నిరుపేద కుటుంబ విద్యార్థుల తల్లిదండ్రులలో నెలకొంది. విద్యార్థుల హాజరుశాతం తక్కువ ఉందని జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వద్ద నుండి పరీక్ష ఫీజులను తీసుకోవడం లేదు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. జనగామ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, సోషల్ వెల్ఫేర్, మోడల్ తదితర మొత్తం 48 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 7, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు 7, కేజీబీవీ 7, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలు 8,సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలు 5, మైనారిటీ 02, ట్రైబల్ వెల్ఫేర్ 1, తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల 01, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో 11 ఉండగా 8880 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మొదటి సంవత్సరంలో 4460 మంది, ద్వితీయ సంవత్సరంలో 4410 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు 1233 మంది జిల్లాలోని 49 ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంకాఫీజు చెల్లించని 1233మంది విద్యార్థులు ఉన్నారు.

ప్రధానంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 2529 మంది విద్యార్థులు ఫీజులు చెల్లించవలసి ఉండగా వారిలో ఇప్పటివరకు 2040 మంది చెల్లించగా ఇంకా 489 మంది విద్యార్థులు ఫీజులు చెల్లించవలసి ఉంది. అందుకు ఇతర కారణాలు ఒక అంశం అయితే ప్రధానంగా హాజరుశాతం లేదనే నెపంతో ఆయా కళాశా లల ప్రిన్సిపాల్స్ ఫీజులు చెల్లించనివ్వడంలేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఆందోళన చెందుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు



పరీక్షలు రాసేందుకు ఫీజు చెల్లించుకోకపోవడంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కుటుంబ పరిస్థితులు, ఆర్థిక నేపథ్యం తదితర సమస్యలతో పనిలోకి వెళ్లడం వల్ల అప్పుడప్పుడు కళాశాలకు వెళ్లలేకపోయారు అనేది వాస్తవం.

కుటుంబ పరిస్థితుల వలన కొద్ది మేరకు ఆధార్ శాతం తగ్గినంతమాత్రాన కళాశాల ప్రిన్సిపాల్ ఫీజు చెల్లించుకోకపోవడంతో పరీక్షలు రాయక ఇంటర్మీడియట్ పూర్తి చేయలేక పోతామనే ఆందోళన చెందుతున్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పేదలకేనా నిబంధనలు...

ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ప్రభుత్వ బడులు కళాశాలలో చదువుకునే వారి విద్యార్థుల సంఖ్య అంతంత మాత్రమేనని చెప్పుకోవచ్చు. కుటుంబ పరిస్థితుల వలన చాలీచాలని బ్రతుకులతో రికార్డతే కానీ డొక్కాడని కుటుంబాల లోని విద్యార్థులే అధిక మంది ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న పరిస్థితి ఉంది. కొను డబ్బు పెట్టి కొనుగోలు చేసే ప్రైవేటు జూనియర్ కళాశాలలో మాత్రం ఎలాంటి నిబంధనలు లేవని, పేదలు చదువుకునే బడులలో ఇలాంటి నిబంధనలు బాధాకరమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### విద్యకు దూరం కారున పేద విద్యార్థులు ...

ఎక్కడ లేని విధంగా జిల్లాలో హాజరు శాతం నిబంధనలతో పేద విద్యార్థులు ఇంటర్మీడియట్ లోనే ఆగిపోయే ప్రమాదం ఉంది. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో అక్కడి ప్రిన్సిపల్ అత్యుత్సవం వలన కొందరు ఫీజులు చెల్లించలేక ఇంటర్మీడియట్ దశలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా విద్యార్థుల నుండి ఫీజులు చెల్లించుకోవాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ప్రిన్సిపల్ పరీక్ష ఫీజు తీసుకోవడం లేదు : తాటికాయల ఈశ్వర్ ,



హాజరు శాతం తక్కువ ఉందని మా కళాశాల ప్రిన్సిపల్ పరీక్ష ఫీజును తీసుకోవడం లేదు. బావి వద్ద పని ఉండ టంతో అప్పుడప్పుడు మాత్రమే కళాశాలకు వెళ్లలేకపోయేవాడిని. పరీక్ష ఫీజు తీసుకోకపోతే సంవత్సరం మొత్తం చదివిన చదువంతా వృథా అవుతుంది.

### పరీక్ష రాయకపోతే చదువు ఆగిపోతుంది : అఖిల్, విద్యార్థి



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష ఫీజు తీసుకోకపోతే చదువు ఇక్కడితో ఆగిపోతుంది. మా ఇంటి వద్ద ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నది. పై చదువు చదవాలనే ఆసక్తి ఉంది ఎలాగైనా పరీక్ష ఫీజులు తీసుకోవాలి.

### పరీక్ష ఫీజులు వెంటనే తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ



ఎలాంటి షరతులు లేకుండా విద్యార్థుల వద్ద నుండి పరీక్ష ఫీజులను వెంటనే చెల్లించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమా డిమాండ్ చేశారు. ప్రైవేటు కళాశాలలో ఫీజుల పేరిట, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరు పేరిట పరీక్ష ఫీజులు తీసుకోవడం ఆపేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు హెచ్చరించారు.

### పరీక్ష ఫీజులు తీసుకుంటాం : కే జితేందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

జిల్లాలోని కొన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నుండి పరీక్ష ఫీజులు తీసుకోలేదని సమా చారం ఉంది.ఆదర్శతో నిబంధన ఉన్నప్పటికీని ఉన్నతా ధికారుల సూచనల మేరకు సడలించాలనే ఆదేశాలు ఉన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి నుండి పరీక్ష ఫీజును తీసుకునేలా చర్యలు తీసుకుంటాం

## 37వ సారి రక్త దానం చేసిన శ్రీరాం శ్రీనివాస్

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

పుట్టిన రోజు వేడుక సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు అన్నారు. మంగళవారం జనగామ మిలీనియం క్లబ్ పూర్వ అధ్యక్షుడు, పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ శ్రీరామ్ శ్రీనివాస్ 54వ పుట్టినరోజు సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు గాదే నరసింహులు అధ్యక్షతన నిర్వహించిన సేవా కార్యక్రమాలలో కన్నా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వీవర్స్ కాలనీలోని ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణం వద్ద నాలుగు సిమెంట్ బెంచీలను వితరణ చేశారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం కింద మొక్కలు నాటారు. తదుపరి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్ష నిర్వహించారు. పుట్టినరోజు సందర్భం పురస్కరించుకుని 37 వ సారి ఆయన రక్త దానం చేశారు. స్థానిక బ్లడ్ బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ అభిమానులు మరో ముగ్గురు బండ బిక్షపతి సూరారం రాజు, రచ్చ శివ రక్త దానం చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ శ్రీనివాస్ సేవా గుణాన్ని అభినందిస్తూ క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులు ప్రసంగించారు. సేవా తత్వం గల శ్రీరామ్ శ్రీనివాస్ జనగామ మిలీనియం క్లబ్ అధ్యక్షునిగా, జోన్ చైర్మన్ గా, రీజనల్ చైర్మన్గా, ఇంకా వివిధ హోదాలలో పనిచేసిన కాలంలో ప్రశంసలు అందుకున్న నాయకుడు. సేవాగుణం ఉన్న ఈయన రెడ్ క్రాస్ సొసైటీ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల సభ్యునిగా కూడా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా శ్రీరాం శ్రీనివాస్ ను క్లబ్ పక్షాన అధ్యక్షుడు, జిల్లా లయన్స్ పక్షాన మాజీ గవర్నర్ కన్నా పరశురాములు సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రంగరాజు ప్రవీణ్ కుమార్, పీఆర్సీ ఏనుగు నర్సిరెడ్డి, కార్యదర్శి వి. వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి బండ భిక్షపతి, పూర్వ అధ్యక్షులు బైరు వెంకటేశ్వర్లు, కాముని శ్రీనివాస్ బాబు, వీవర్స్ కాలని ప్రముఖులు ఎనగందుల బిక్షపతి , కాముని సమ్మయ్య దాసరి సుమన్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల రూ.1లక్ష విరాళం

**నవతెలంగాణ-పాలకుర్తి**



చదువుకున్న పాఠశాలను నూతన హంగులతో అభివృద్ధి చేయాలని దఢ సంక ల్పంతో పూర్వ విద్యార్థులు పాఠశాలకు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. మండలంలోని గూడూరు ఉన్నతపాఠశాలలో 19 96-97 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రైవేటు ధీటుగా విద్యను అందించాలని లక్ష్యంతో ఆర్థిక సహాయాన్ని అందించా మని తెలిపారు. విరాళాన్ని అందజేసిన పూర్వ విద్యార్థులను డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య పాఠశాల అభివృద్ధికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులను సన్మానించారు. పాఠశాలలో చదివి ఆర్థిక సహాయాన్ని అందించిన పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐరేని శైలజ అభినందించారు.

ఈ కార్యక్రమంలో మడత రవీంద్రుడు, బెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవతెలంగాణ-పాలకుర్తి**

మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన దేవస్థానం రామకృష్ణ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మంగళవారం కుటుంబ సభ్యులను పద్మశాలీ సంఘం మండల అధ్యక్షులు మాచర్ల సారయ్యతో పాటు సహాయ కార్యదర్శి శ్రీరామ్ సుధాకర్‌లు రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి, మతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. రామకృష్ణ మృతి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ చేనేత ఐక్యవేదిక జనగామ జిల్లా అధ్యక్షులు కూరపాటి సుదర్శన్, మండల నాయకులు దేవసాని రాజు, బమ్మెర పద్మశాలి అధ్యక్షులు దేవసాని నరేష్, బమ్మెర పద్మశాలి సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బుగులు వెంకటేశ్వరాలయ అభివృద్ధికి కృషి

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**



చిలప్పూర్ంగపట్ట ఇలవేల్పు శ్రీబుగులు వెంకటేశ్వరుని సన్నిధి రెండో తిరుపతిగా విరాజిల్లుతు న్నదని ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. అష్టదళ పద్మారాధన పురస్కరించు కుని మంగళవారం బంగారు పద్మాలతో అలంకరించా రు. 4లక్షల రూపాయల పెండింగ్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అతి థి హం, భక్తుల సౌకర్యార్థం వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర ద్వారం దర్శన వైభవ వేడుకల్లో అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దేవస్థాన అభివృద్ధికి ధర్మకర్తలు చల్లా వెంకటరమణాదేవి రాజమహేందర్ రెడ్డి దంపతులు రూ.1,00,016 లు, పుల్యాల నారాయణ రెడ్డి రూ.50వేల సాయం అందించినట్లు తెలిపారు.

దేవాలయ అభివద్ధికి భక్తులు సహకరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మీప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ మోహన్, అర్చకులు రవీందర్ శర్మ సౌమిత్రి రంగాచార్యులు, క్రిష్ణామాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో అదనపు కలెక్టర్ పూజలు

### ఈవో అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం

**నవతెలంగాణ-పాలకుర్తి**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికి పట్టు వస్త్రాలతో సన్మానించా రు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ ఆల యాన్ని ఎప్పుడు సందర్శించిన ఈవో అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్ర హం వ్యక్తం చేశారు.

ఆలయానికి సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఈవో అందుబాటులో ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించారు. ఈవో లేకపోవ డంతో ఆలయం ఎలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈవో ఆలయంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
బుధవారం డిసెంబర్ 18, 2024
www.navatelangana.com

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు గౌడ కులస్తుల వినతి

నవతెలంగాణ-గూడూరు



ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా ఏజెన్సీ గ్రామాలలోని గౌడ కులస్తులు హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ గ్రామాలలో తొలగించినటువంటి గౌడ సొసైటీలను, ఎక్స్‌గ్రేషియా, గౌడ కులస్తులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందటం లేదని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం ఇట్టి అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో ఫ్రీడమ్ ఫైటర్ గుండాల నరసయ్య గౌడ్, మెరుగు మల్లయ్య, సమ్మెట సాంబయ్య, గోపగోని యాదగిరి, గొడిశాల సారయ్య, మెరుగు కట్టమల్లు, బుల్లి కొండ వెంకన్నలు పాల్గొన్నారు.

## హక్కులు అడిగితే అరెస్టులా..?

### సీఐటీయూ మండల అధ్యక్షుడు కసిరబోయిన కుమారస్వామి

నవతెలంగాణ-పెద్దవంగర:



గ్రామపంచాయతీ కార్మికులు హక్కులు అడిగితే అరెస్టులు చేస్తారా అని సీఐటీయూ మండల అధ్యక్షుడు కసిరబోయిన కుమారస్వామి, సంఘం గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి సోమ నర్సయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. జీపీ కార్మికులు తలపెట్టిన చలో హైదరాబాద్ మహాధర్నాకు వెళ్లనీయకుండా గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈదురు ఎల్లమ్మ, చిలుక యాకయ్య, వెంకటయ్య, సోమక్క, ఓరిగంటి సోమనర్సయ్య, ఈదురు ఎల్లమ్మ చిలుక యాకయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-గార్ల:



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ తరలి వెళ్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఆందోళనకు వెళుతున్న మండల నాయకులను, కార్మికులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని, కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న కార్మికులను అక్రమ అరెస్టులు చేసి నిర్బంధాలకు గురి చేయడం సరికాదన్నారు. కార్మికులను అణిచివేసేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ విధానాన్ని మాను కోవాలని, పారిశుధ్య కార్మికుల అక్రమ అరెస్టు లను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మండల అధ్యక్షులు పి.దాస్, నరేష్, కిరణ్, ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలివ్వాలి

### నల్లు సుధాకర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

నవతెలంగాణ-కురవి




ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా తెల్ల రేషన్ కార్డులు జారీ చేయకుండా తాత్సర్యం చేయడం వల్ల పేదలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని, ఇంటి స్థలాలు సెంటు భూమి కూడా ఇవ్వకుండా ఉండడం వలన లక్షలాదిమంది పేద ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా ఎర్రజెండా నీడలో గుడిసెలు వేసుకున్నారని వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలివ్వాలని, ప్రజా పాలన దరఖాస్తు తో సంబంధం లేకుండా పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, కాలయాపన చేయకుండా ఎన్నికల హామీలను అమలు పర్చాలని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని కోరారు. తాసిల్దార్ ఉప్పల సునీల్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, తురక రమేష్ దూది కట్ల సారయ్య, సత్యనారాయణ, యాకయ్య, రుక్మిణి, సరస్వతి, నాగమణి రాధా, విజయ, రమణమ్మ వాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు దీక్షకు సీపీఐ సంఘీభావం.

నవతెలంగాణ -కురవి



మూడు రోజులుగా తట్టుపల్లి గ్రామానికి చెందిన రైతు బేతమల్లు సహదేవు తను తీసుకున్న బ్యాంకు అప్పు రూ.80000 మాఫీ కాకపోవడంతో దీక్ష నిర్వహిస్తున్న రైతుకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మంగళవారం సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతుల యొక్క సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి, ఏ కారణం చేత రుణమాఫీ కాలేదు స్పష్టంగా తెలియచెప్పే యంత్రాంగం లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని గత ప్రభుత్వం లాగానే కొంతమంది రైతులకు రుణమాఫీ చేయకుండా ఎగనామ పెట్టాలని దురుద్దేశం స్పష్టంగా కనబడుతుందని విమర్శించారు. భేషరతుగా రూ.2 లక్షల రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం.. భార్య ఆందోళన..

నవతెలంగాణ-పెద్దవంగర:

కష్టసుఖాల్లో తోడుగా ఉండాల్సిన భర్త, వేరే మహిళతో సహజీవనం సాగిస్తూ, వేధింపులకు గురి చేయడంతో ఓ మహిళ రోడ్డెక్కింది. పోలీసులు తనకు న్యాయం చేయాలని మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని శంకర్ తండాకు చెందిన గుగులోత్ అనుషను కేసముద్రం మండల పరిధిలోని సప్పిడిగుట్ట తండాకు చెందిన బానోత్ రాజేష్‌కు ఇచ్చి 2016 లో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివాహం అయినప్పటి నుండి అదనపు కట్నం తేవాలని తల్లిదండ్రులతో కలిసి భౌతిక దాడులు, వేధింపులకు గురి చేస్తుండని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు మరో మహిళ తో కలిసి సహజీవనం కొనసాగిస్తున్నాడు. దీంతో గత కొంత కాలంగా గొడవలు జరుగుతుండడంతో పెద్ద మనుషుల సమక్షంలో తీర్మానం చేశారు. అయినా అతనిలో మార్పు రాకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో పోలీసులు ఎక్కడ రిమాండ్‌కు పంపుతారో అనే భయంతో పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించింది. తనను మోసం చేసిన భర్త, అత్తమామలపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని విలపించింది.



## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి..

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబాబాద్‌లో ఎస్ఎస్‌వీఎల్ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పెన్షన్ ఆఫ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పెన్షనర్ల సంఘం, అధ్యక్షులు మైస నాగయ్య, కార్యదర్శి సోమయ్యలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే..

### ఉల్లేపల్లి దళితుల భూములకు పట్టాలివ్వాలి

### భూముల్లోకి వెళ్లడానికి దారి ఏర్పాటు చేయాలి

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండలం ఊలేపల్లి గ్రామంలో దళితులకు పట్టాలి ఇచ్చిన భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బృందం సభ్యులు గ్రామంలో సర్వే నిర్వహించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ గ్రామ దళితులకు 18 మందికి 1992 సంవత్సరంలో 274, 160 సర్వే నెంబర్లలో 16 మందికి 32 ఎకరాల భూమిని అసైన్‌మెంట్ చేసి పట్టాలిచ్చారు. కానీ నేటికీ బాధిత రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలేదని ఆరోపించారు. దీంతో రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు అందక వ్యవసాయం చేయలేక అప్పుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల దగ్గరకి వెళ్ళటానికి సరియైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, దళితులు సర్వే సభ్యులకు వివరించినట్లు తెలిపారు. తక్షణమే దళితులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భూ సమస్యలపై మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని ఆయన వెల్లడించారు. ఈసర్వే కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్య, అసైన్‌మెంట్ భూమి సాగుదారులు నవిలే వెంకన్న, నవిల పరశురాములు, పాల్వాయి వెంకన్న, కంచనపల్లి రాములు, సాంద్ర, ఉప్పలయ్య, కంచరపల్లి ఉప్పలయ్య, నవిల కాలమ్మ, పాల్వాయి లలిత, మంగమ్మ, ఈరమ్మ, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

### తానంచర్ల ఆనకట్టకు మరమ్మతులు చేపట్టాలి..

సీపీఐ(ఎం) మండల నాయకులు బాణాల రాజన్న

మరిపెడ మండలం తానంచర్ల ఆనకట్టకు మరమ్మత్తులు వెంటనే చేపట్టి పేదా రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) మరిపెడ మండల నాయకులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం తెగిపోయిన తానంచర్ల ఆనకట్టను పరిశీలించారు అనంతరం రాజన్న మాట్లాడుతూ వెంటనే మరమ్మత్తులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించి రిపేర్ చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని రాజన్న డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగాన్ని సమీకరించి ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆనకట్ట పరిధిలోని రైతులు భూక్య వెంకన్న, భూక్య సేవియా, భూత్యకీర్య, మంగ్య, రూపుల సరేష్, మంత అనిత, రాములు, తదితరులు పాల్గొన్నారు.





### కార్మికులు, కూలీలకు ఉపాధి కల్పించాలి..

వీరారం సీపీఐ(ఎం) సర్వేలో మండల నాయకులు కొండ ఉప్పలయ్య, మరిపెడ మండలం వీరారం గ్రామంలో ప్రజలకు పనులు లేక పనుల కోసం ఎదురుచూస్తున్నారని కొంతమంది విలవిలలాడుతున్నారని వ్యవసాయ కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వీరారం గ్రామంలో ఇంటింటికి సీపీఐ (ఎం) కార్యక్రమంలో భాగంగా ఆయన సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొమ్ము రాములు, ఎన్.పున్నయ్య, కె.లచ్చయ్య, బి.మంగయ్య, ఎన్.వెంకన్న, కె.రాధిక, కె.మానస, మహేశ్వరి, సోమయ్య, తదితరులు ఉన్నారు.

**మహబూబాబాద్:**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కాలనీ స్నేహనగర్ బస్టాండ్ మెయిన్ రోడ్, మార్కండేయ గుడి సందులో సర్వే నిర్వహించారు. ఈసర్వేను ఉద్దేశించి సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, పెన్షన్లు, రేషన్ కార్డులు కూలీలకు పని దొరకక చాలా ఇబ్బందులు పడతున్నారని, వారికి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలన్నారు. రాబోయే కాలంలో వార్డులో ఉన్న ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మామిండ్ల నరసింహారావు రామ్మూర్తి, తాజ్ పాషా, ఉపేందర్ రామ స్వామి, శ్రీను, వెంకన్న, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, శివ రాణి, మెహన్, రఘులు పాల్గొన్నారు.





**మహబూబాబాద్:**

మాటలకే పరిమితమైన ప్రభుత్వ వాగ్దానాలు సమస్యలతో అల్లాడుతున్న గిరిజనులను పట్టించుకునే వారు కరువయ్యారని సీపీఐ(ఎం) మహబూబాబాద్ పట్టణ నాయకులు నక్క సైదులు విమర్శించారు. మంగళవారం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో మంగళవారం చెరువు కొమ్ము తండా, జగ్గు తండా, రామ్‌సింగ్ తండాలో ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈసర్వే కార్యక్రమంలో నలమాస బేబీ, ఎస్‌కే.జరీనా, కొప్పు రామచంద్రు, ఉల్లోజు ఇందిరమ్మ, రాకూరి ఉప్పలయ్య, యాతం మల్లయ్య, శెట్టి సజన, కోమెర వెంకటేశ్వర్లు, బూర్గుల జానకి, గువ్వల రాజ్యలక్ష్మి, ఎస్‌కే.నూర్జ, కొమ్ము లక్ష్మి, గుడోజు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్:**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు నందినగరం కాలనీలో మురికి కాలువలు తీసే నాధుడు లేక దుర్వాసన వస్తున్నాయని ప్రజలు తట్టుకోలేకపోతున్నారని మాజీ కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ ఆందోళన వ్యక్తం చేశారు మంగళవారం 30 వార్డులోని నందినగర్ కాలనీలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను అధ్యయనం చేయడం కోసం సీపీఐ(ఎం) పార్టీ ఇంటింటి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ వార్డు కౌన్సిలర్ సీపీఐ(ఎం) పార్టీ పట్టణ నాయకురాలు శాగంటి భాగ్యమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో మిగతావి అమలు చేయకపోతే భారీ ఎత్తున జన సమీకరణ చేసి మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ నాయకులు చీపిరి యాకయ్య, సీపీఐ(ఎం) వన్ టౌన్ ఏరియా కమిటీ సభ్యులు వీరనేని సుధాకర్, గుండా ఉపేంద్ర, గూగులోతు భద్రమ్మ, జాడి రామచంద్రు, పాక నాగభూషణం, వేమూరు సందీప్, గుర్రాల టిల్లు, ఇర్రు భిక్షం, శాగంటి వీరన్న, పూల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





**కురవి:**

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇంటింటిసర్వేను కందికొండ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ నాయకులు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గ్రామంలో ఇండ్లు, పెన్షన్లు, సీసీ రోడ్లు తోట వెంకన్న ఇంటి నుంచి కొత్త యశోద ఇంటివరికి రోడ్డు వేయించాలని అనేక సమస్యలు సర్వేలో వచ్చినందున పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో రాములు, ఉప్పలయ్య, ఎల్లయ్య, ఒంగూరు వీరయ్య, తోట సుశీలస్వామినాయక్, గోపయ్య అబ్బయ్య, యాదగిరి, గోపయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

**కేసముద్రంరూరల్:**

కే సముద్రం స్టేషన్‌లోని లక్ష్మీనగర్ లో సీపీఐ(ఎం) పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే మంగళవారం నిర్వహించారు. ఈసర్వేను ఉద్దేశించి సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ లక్ష్మీనగర్ 7వ వార్డులో సీసీ రోడ్లు నిర్మించాలని, సైడ్ కాలువ మధ్యలో ధ్వంసమైందని, దీని వల్ల మురుగునీరు నిలిచి పందులు స్వైర విహారం చేస్తున్నాయని, దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, తక్షణమే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కాలువ నిర్మించాలలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అర్హులైన మహిళలకు నెలకు రూ. 2500లు ఇవ్వాలని, ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కమిటీ సభ్యులు వేల్పుగొండ సావిత్ర, సోమారపు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు లూటీ.. తూములు చెడిపోయినా స్పందించని వైనం..!

### పత్తాలేని ఇరిగేషన్ అధికారులు..?

నవతెలంగాణ-చిన్న గూడూరు





చిన్న గూడూరు మండల వ్యాప్తంగా చెరువుల లూటీ(మట్టి తోలకం) అయినా, తూములు చెడిపోయినా స్పందించని అధికారులు ఎవరైనా ఉన్నారా... అంటే అది ముమ్మాటికి ఇరిగేషన్ అధికారులే ఉంటారన్నది ఇక్కడ నగ్నసత్యం. వివరాల్లోకి వెళితే.. చిన్న గూడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువులు లూటీ అయినా (అనగా మట్టి తోలకం) తూములు చెడిపోయిన ఇరిగేషన్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేనే లేవు. గత కొద్ది రోజుల క్రితం చిన్న గూడూరు మండల కేంద్రంలోని ముత్యాలమ్మ కుంట, నక్కల తూము చెడిపోయి వృధాగా నీరు తరులుతున్న క్రమంలో స్థానిక ఏఈని రైతులు చరవాణి ద్వారా తెలుపగా ఏమాత్రం కూడా స్పందించలేదు. కాగా ఆ ప్రాంతంలోని రైతులు కొంత డబ్బు సమకూర్చుకొని తూము నుంచి వృధాగా పోతున్న నీటిని కట్టడి చేశారు. ఇలాంటి సందర్భం చాలా గ్రామాల్లో నెలకొని ఉంది. కాని ఇరిగేషన్ అధికారులు మాత్రం తమ మొద్దు నిద్రను విడవడం లేదని రైతులు అసహ్యించుకుంటున్నారు. రోడ్డు నిర్మాణ పనులను వేసవికాలంలో టన్నులకొద్ది మట్టి తరలించడంతో చెరువులు లూటీ చేశారు. ఎక్కువ మొత్తంలో మట్టిని తరలించడం ఏంటని ప్రశ్నిస్తే సమాధానం శూన్యం.. ఇది ఇరిగేషన్ అధికారుల పరిస్థితి.

### చెడిపోయిన తూములను వెంటనే పునరుద్ధరణ చేయాలి

షేక్ జానీ, చిన్నగూడూరు గ్రామ రైతు



మా గ్రామంలోని చెడిపోయిన తూమును వెంటనే బాగు చేసి మా ప్రాంత రైతులను ఆదుకోవాలని గతంలో ఎన్నోమార్లు ఇరిగేషన్ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు. దయచేసి కలెక్టర్ స్పందించి మరమ్మత్తు చేయా లని కోరుతున్నాం.

## జీపీ కార్మికుల అక్రమ అరెస్ట్‌లను ఖండించండి..

### సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు

నవతెలంగాణ-ఇనుగుర్తి



గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ పిలుపులో భాగంగా కేసముద్రం, ఇనుగుర్తి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్నా సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం బాధాకరమని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో పనులు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడిన తరగతులకు చెందిన వారే ఉన్నారన్నారు. గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, కాని ప్రభుత్వాలు, పాలకులు గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకపోవడం, వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాటోతు మంగీలాల్, కొమురయ్య, బోళ్ళ రాములు, ఉమా, ప్రసాద్, దర్గయ్య, యాకమ్మ, సోమక్క, పార్వతమ్మ భిక్షం, చందు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం,పోలీసుల వైఖరిని మార్చుకోవాలి.

సీపీఐ(ఎం) ఇనుగుర్తి అధ్యక్షుడు ఆవుల వెంకన్న



గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని మంగళవారం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళు తున్న సిబ్బందిని ప్రభుత్వం, పోలీసులు అక్రమంగా అరె స్టు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరిని మార్చుకొని కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అనుమతినిచ్చి జీపీ కార్మికులను అడ్డుకోవడం అన్యాయం

### ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మి కులు తమ సమస్యల పరిష్కారం కోసం డిసె ంబర్ 17న చలో హైద రాబాద్‌కు అనుమతినిచ్చి అర్ధరాత్రి నుం డి సంఘ నాయ కులను, కార్మికులను అక్రమంగా పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం ఏమిటని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు నిరసనగా మంగళవారం తొర్రూర్‌లోని గాంధీ విగ్రహం ఎదురుగా రాస్తారోకోను నిర్వహించారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ 250 మందితో ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించుకోవచ్చునని అనుమతినిచ్చిన ప్రభుత్వం తనతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది మందిని అదుపులోకి తీసుకోవటం ప్రభుత్వం తాను ఇచ్చిన పర్మిషన్ని ఉల్లంఘించడమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన పూనుకోకపోతే డిసెంబర్ 20 తర్వాత నిరవధిక సమ్మెలోకి పోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు, మండల అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోజు బుచ్చిలింగం, సహాయ కార్యదర్శి తండ లింగమూర్తి, బందు రాము, కార్యవర్గ సభ్యులు వేణు, వెంకన్న, గౌస్, ప్రభాకర్, సత్తయ్య, వెంకటమ్మ, లక్ష్మి, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రైతు బీమా డబ్బులు తన ఖాతాలో వేసుకున్న ఎఈవో..!

### నిరక్షరాస్యతను, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని

### రూ.5లక్షలకు ఎసరుపెట్టే ఎత్తుగడ..

### గతంలో పనిచేసిన ప్రాంతాల్లోనూ ఏఈవోపై పలు ఆరోపణలు.

నవతెలంగాణ-కురవి



మరణించిన రైతు కుటుంబానికి రైతు బీమా నగదును అందించాల్సిన ఎఈవో బాధిత కుటుంబ నిరక్షరాస్యతను ఆసరా చేసుకొని డబ్బులు కాజేసిన సంఘటన గుండ్రాతిమడుగు గేటుతండాలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాతిమడుగు గేటుతండాకు చెందిన గిరిజనరైతు ఈఏడాది జూన్ 9న మృతి చెందాడు. నామినిగా ఉన్న ఆయన భార్య బానోతు ఇరానీ స్థానికుల సహాయంతో రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 10న బీమా సొమ్ము రూ.ఐదు లక్షలు ఇరానీ ఖాతాలో జమయ్యాయి. కాని ఆవిషయం ఆమెకు తెలియలేదు. ఇరానీ నిరక్షురాస్యురాలు కావడంతో ఆమె నిరక్షరాస్యతను, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఎఈవో బానోతు కళ్యాణ్ కొన్ని సంతకాలు చేస్తే నగదు వెంటనే చేతికి వస్తాయని నమ్మించి చెక్కుపై సంతకం చేయించుకున్నాడు. అక్టోబర్ 19న ఇరానీ ఖాతాలో ఉన్న రూ.ఐదు లక్షలు తన ఖాతాకు బదిలీ చేయించుకున్నాడు. నెల తర్వాత ఇరానీ గుండ్రాతిమడుగులోని బ్యాంకుకు వెళ్లి ఆరాతీయగా ఆమె ఖాతాలోని నగదు ఎఈవో కళ్యాణ్ ఖాతాకు బదిలీ అయిందని అధికారులు తెలిపారు. దీనిపై ఎఈవో కళ్యాణ్‌ను బాదితులు ప్రశ్నించగా వారంరోజుల్లో డబ్బులు తీసుకోండంటూ ఓ చెక్కు ఇచ్చాడు. కాని ఆ చెక్కు కూడా బౌన్స్ అయింది. దీంతో దిక్కుతోచని బాధితురాలు ఇరానీ లబోదిబోమంటూ కురవి పోలీసులను ఆశ్రయించారు. గతంలో కళ్యాణ్ విధులు నిర్వహించిన చోట కూడా ఇలాంటి అవకతవకలు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.

## జీపీ కార్మికుల అక్రమ అరెస్టులు ఖండించండి.

### సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ పిలుపులో కేసముద్రం, ఇనుగుర్తి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ వెళుతున్న సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . గత కొన్ని ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో పనులు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడిన తరగతులకు చెందిన వారే ఉన్నారన్నారు. గ్రామ అభివద్ధిలో గ్రామపంచాయతీ కార్మికులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, కాని ప్రభుత్వాలు, పాలకులు గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకపోవడం, వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారంగా అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జాటోతు మంగీలాల్ కొమురయ్య బోళ్ళ రాములు, ఉమా ప్రసాద్, దర్గయ్య, యాకమ్మ, సోమక్క, పార్వతమ్మ, భిక్షం, చందులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం డిసెంబర్ 18, 2024

## రెండో రోజు కొనసాగిన సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడలు ముమ్మరంగా సాగాయి. రెండో రోజు బాల బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, చెస్, హాకీ పోటీలు నిర్వహించగా క్రీడాకారులు ఎంత ఉత్సాహవంతంగా క్రీడా పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చూపారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ చిర్ర రఘు మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్రీడలకు పంపనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డివైఎస్ కార్యాలయ సిబ్బంది సాగర్, జిల్లాలోని బీఈడీ, పీఈటీలు రమేష్, రాజన్న, సాంబమూర్తి, నిరుపటి అజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ములుగు



సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు మంగళవారం జిల్లా కేంద్రంలో ఎనిమిదవ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు సర్వోతో ముఖాభివద్ధి చెందడానికి క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను తక్షణమే పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్య బోధనలు చేస్తున్న ఉద్యోగస్తులు రోడ్డుపైకి వచ్చి నిలవధిక సమ్మె కార్యక్రమాలు చేస్తుంటే భావి భారత పౌరులు ఏ విధంగా తయారవుతారని జిల్లా అధ్యక్షులు ప్రశ్నించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా,ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు స్వాతి, అనిత, ప్రవీణ్, విష్ణు, తిరుమల, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, విజయ్, దేవేందర్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మతాల పట్ల అవగాహన

### బిట్స్ ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులకు అన్ని మతాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లోని యు.కే.జీ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో వివిధ మతాలకు సంబంధించిన ప్రార్థన మందిరాలను సందర్శించడం ద్వారా ప్రతి మతం ఎంతో గొప్పదని, సబ్ కా మాలిక్ ఏక్ హై అనే విషయాన్ని విద్యార్థులు ఇప్పటి నుండే తెలుసుకుంటారని దేవాలయం, చర్చి, మసీదు స్థానిక భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. విద్యార్థులకు క్షేత్ర పర్యటనలు చేపట్టినందుకుగాను ప్రిన్సిపాల్‌కె, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ ఎ.వనజ, సెక్రటరీ డాక్టర్. జి. రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అయ్యప్ప స్వాముల పూజలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం వద్ద మంగళవారం అయ్యప్ప స్వాములు పూజలు చేశారు. గురు స్వాముల మామిళ్ల కృష్ణస్వామి, యామా సుధీర్ గురుస్వామి, మోహన్ గురు స్వామి, గుర్రం తిరుపతిస్వామి, తాళ్లపల్లి హర్షవర్ధన్ స్వామి, మార్క సాయిస్వామి, ధనరాజ్ స్వామి, రోహిత్ స్వామి, రాకేశ్ స్వామి, లావుడ్య వినోద్‌స్వామి, స్వామి, భాస్కర్‌స్వామి, రాజు స్వామి,దూలం శివస్వామి, గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు రవిగౌడ్, ల్యదల్ల సమ్మయ్యగౌడ్, బుర రాజ్‌గోపాల్‌గౌడ్, మార్క మొగిలిగౌడ్ పూజలో పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి మొక్కులు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పోచమ్మ తల్లి అమ్మవారికి మంగళవారం రామాలయ కమిటీ ఆధ్వర్యంలో మొక్కులు చెల్లించారు. శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగాలని రామాలయ కమిటీ సభ్యులు గణపురం పోచమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు పసుపు, కుంకుమ, పూలు, పండ్లను అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధనగౌడ్, రామాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడాలి

### మాత శ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్

నవతెలంగాణ-టేకుమట్ల

అణగారిన వర్గాల, పీడిత వర్గాల అభ్యున్నతి కోసం నూతనంగా ఎన్నికైన ఎన్‌హెచ్‌ఆర్సీ కమిటీలు పాటుపడాలని మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మండల కమిటీలకు అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య,కోటగిరి సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజయ్య, జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళ మృతికి కారణమైన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్రవంతి అనే మహిళ మృతికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేసినట్టు చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, టేకుమట్ల ఎస్సై ప్రసాద్ తెలిపారు. భార్యాభర్తల మధ్య చిచ్చుపెట్టడంతో స్రవంతి ఆత్మహత్య చేసుకుంది. స్రవంతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మహిళ ఆత్మహత్యకు కారణమైన మచ్చ రాకేష్‌ను అరెస్టు రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

## మృతదేహానికి శ్రీనుబాబు నివాళులు

నవతెలంగాణ మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ భర్త మాచర్ల సారయ్య సోమవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందగా విషయం తెలుసుకున్న శ్రీధర్‌బాబుకు వెళ్లి సారయ్య మృతదేహానికి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనుబాబు వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్‌ఖాన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాజీ విలాస్‌రావు, మహాదేవపూర్ మండల సీనియర్ నాయకులు వామన్‌రావు మాజీ ఎంపీటీసీ సుధాకర్, కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులు కామెడి శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, పవనశర్మ తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన గొర్రెలపై విచారణ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కన్నెపల్లి గ్రామంలో ఇటీవల వరి ధాన్యం తిని సుమారు 32 గొర్రెలు చనిపోవడంతో పాటు మరికొన్ని గొర్రెలు సీరియస్‌గా ఉండడంతో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పశువైద్యాధికారి కుమారస్వామి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.అధికారులు కన్నెపల్లి గ్రామాన్ని సందర్శించి చనిపోయిన గొర్రెల వివరాలు, యజమానుల పేర్లు పూర్తి వివరాలు సేకరించి వారికి నష్ట పరిహారం అందించేందుకు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించినట్టు కుమారస్వామి తెలిపారు. ఆయన వెంట మహాదేవపూర్ పశు వైద్యాధికారి రాజబాబు, గొర్రెల కాపర్లు సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరం 01-04-2023 నుండి 31-03-2024 వరకు మండలంలోని 18గ్రామపంచాయతీలో కూలీల ద్వారా చేపట్టిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీ చేయు నిమిత్తం, స్టేట్ రిసోర్స్ పర్సన్ నాగరాజు ఆధ్వర్యంలో తనిఖీ బృందం సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం మండలంలోని గ్రామాలలో ఆడిట్ బృందం మూడు రోజుల పాటు చేపట్టిన పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి రికార్డులను సరి చూడడం, అవకతవకలను గుర్తించారు. 18 గ్రామ పంచాయతీలలో తనిఖీ బందం పర్యటించి గుర్తించిన అవకతవకలను ప్రజా వేదికలో చదివి వినిపించి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలకు ప్రజా వేదిక ప్రెసిడెంట్ అధికారి సిఫార్సు చేయాలని ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు తెలిపారు.

## జోరుగా సాగుతున్న ఇసుక దందా..

### పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు
### ప్రభుత్వ ఆదాయాని భారీ గండి

నవతెలంగాణ-చిట్యాల

భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లో అక్రమంగా ఇసుక జోరుగా కొనసాగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. టేకుమట్ల, మొగుళ్లపల్లి, చిట్యాల



మండలాల్లో పలు గ్రామాల్లో విచ్చలవిడిగా ఇసుక దందా యథేచ్ఛగా నడుస్తున్నప్పటికీ అక్రమ ఇసుక దారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు కొద్దిగా విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా ఇసుక బకాసురులు ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని మండల ప్రశ్నిస్తున్నారు. చిట్యాల మండలంలోని కాల్వపల్లి, నవాబుపేట, టేకుమట్ల మండలంలోని కలికోట, ఎం పేడు, వెంకటరావుపల్లి, బోర్నపల్లి, చలివాగు పరివాహ ప్రాంతాల గ్రామాల్లో మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు, చలివాగు పరివాహప్రాంతాల్లో అక్రమంగా ఇసుక జోరుగా వందల ట్రాక్టర్ తరలిస్తున్నారు. ఈ ప్రాంతంలోని ఇసుకకు అత్యధిక గిరాకీ ఉండడంతో స్థానిక లీడర్లు అండదండలతో ఇసుక మాఫియా జోరుగా కొనసాగుతోంది. ఈ ప్రాంత ఇసుకను పరకాల, హనుమకొండ తదితర ప్రాంతాలకు తరలిస్తూ అధిక రేట్లకు విక్రయిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.

ఈ ప్రాంతానికి చెందిన ఇసుకను వేరే మండలానికి చెందినవారు అక్రమ దందాను జోరుగా కొనసాగిస్తున్నారు. కలికోట చలివాగు ఒడ్డుకు ఇసుకను పెద్ద మొత్తంలో ఒక్క దగ్గర డంపు చేసి లారీలలో తరలిస్తున్నారు. స్థానిక ప్రాంతాల కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్లాది రూపాయల అక్రమంగా సంపాదిస్తూ ఈ ప్రాంత సహజ సంపదను కొల్లగొడుతున్నారు. మైనింగ్ ఏడి పర్మిషన్ రెవెన్యూ అధికారుల పర్మిషన్, పంచాయతీ కార్యదర్శి పర్మిషన్ తీసుకుంటున్నామని తప్పుడు ప్రచారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా అక్రమంగా తరలిస్తున్నా మైనింగ్, రెవెన్యూ అధికారుల మౌనంగా ఉండటం గమనార్హం.



ఇసుక అక్రమ దందాను అరికట్టడంలో రెవెన్యూ, మైనింగ్ శాఖ విఫలం

మండలంలో ఇసుక అక్రమ దందా జోరుగా కొనసాగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడంలో తీవ్రంగా విఫలమయ్యారని, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. మంగళవారం కాల్వపల్లి శివారులోని మానేరు వాగు ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఇసుక దందాను అరికట్టడంలో విఫలమైన సంబంధిత మైనింగ్, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయకుంటే సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు రామ్ చందర్ మాదిగ సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు గంధం శంకర్ మండల కార్యదర్శి ఆకునూరి జగన్ రాజుపాల్గొన్నారు.

## లగచర్ల రైతులను విడుదల చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

లగచర్ల రైతులను తక్షణమే విడుదల చేయాలని టిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు కటకం జనార్దన్ జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డిలు అన్నారు. లగచర్ల గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్ జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డిలు మాట్లాడారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, భూపాలపల్లి అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి రవి, ఎండి కరీం, చిన్నాల ప్రవీణ్ కుమార్, జుమ్ములాల్, జనార్దన్ రెడ్డి, కష్ణమూర్తి, పోలవీని అశోక్, నలిగేటి సతీష్ కుమార్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

**మొగుళ్లపల్లి :** లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి,



మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, రాములు, సీనియర్ నాయకులు శ్రీధర్, రవీందర్, కుమార్, అన్నారెడ్డి జగ్గారావు, రహీం, రమేష్, నరేందర్, ఆయా గ్రామాల అధ్యక్షులు, మహమ్మద్ యాకోబు, ఇంగ్లీ రాజు, కత్తి రాజు పాల్గొన్నారు.

**గణపురం :** మండలంలోని చెల్పూరు గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్రంలో రైతులపై జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా, లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు నడిపెల్లి మధుసూదన్‌రావు, తోట మానస శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మంద అశోక్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎండి రజియా పాల్గొన్నారు.

## పిల్లలు లేని వారికి దత్తత ఓ వరం

### అక్రమ దత్తత చట్టరీత్యా నేరం
### జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష

నవతెలంగాణ-ములుగు

పిల్లలు లేని వారికి దత్తత ఓ వరం...అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని ఐసీడీఎస్ సిడిపిఓ లు, సూపర్వైజర్లు, మహిళా సాధికారత కేంద్రం, భరోసా సిబ్బందికి దత్తత మార్గదర్శకాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష మాట్లాడుతూ పిల్లలు లేని వారికి దత్తత ఓ వరం అని అన్నారు. సంతానం లేక ఎంతో మంది దంపతులు మనోవేదనకు గురవుతుంటారని, ఈ క్రమంలోనే సరైన అవగాహన లేక బయట నుండి పిల్లలను దత్తత తీసుకోవడం లేదా కొనడం చేస్తారని ఇది చట్ట విరుద్ధమని, ఇది అక్రమ దత్తత కిందకు వస్తుంది కావున చట్టరీత్యా నేరం అన్నారు, అలా అక్రమ దత్తత తీసుకున్న వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తప్పవని అన్నారు.




మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని సిడిపిఓలు, సూపర్వైజర్లు సీఎంపిఓలుగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తారన్నారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే అక్రమ దత్తత లేదా పిల్లల అక్రమ కొనుగోలు వంటి విషయాలపై ఎలా వ్యవహరించాలి అనే విషయం పై ఈ శిక్షణ ద్వారా సంపూర్ణ అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శిక్షణలో పాల్గొన్న సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, పరిరక్షణ అధికారి హరికష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు

### డిసెంబర్ 22న 'కాకతీ' కధనభేరి
### సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్‌చే మంగళవారం వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల లో డిసెంబర్ 22న వరంగల్ లో జరగనున్న కాకతీ కదనభేరి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1. 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయులతో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ ఏకీకత పెన్షన్ విధానం అనేది సామాజిక భద్రత



చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని స్థిత ప్రజ్ఞ తెలిపారు. అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ప్రధాన కార్యదర్శి మంకిడి రవి, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వినాయక్, జిల్లా సెక్రటరీ నరేష్, మీడియా ఇన్చార్జ్ సమ్మయ్య సిపిఎస్ ఉద్యోగులు పత్తిరి శ్రీధర్, వీరాస్వామి, సూరయ్య పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి హుండీ ఆదాయం 8లక్షల92వేలు

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొడవటంచ ఆలయంలో మంగళవారం నాలుగు నెలలుగా స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా 8, లక్షల 92, వేలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్. మహేష్ తెలిపారు. లెక్కింపులో పరకాల డివిజన్ పరిశీలుకులు ఎస్. కవిత, పోలీస్ సిబ్బంది లింగమూర్తి, పంచాయతీ కార్యదర్శి అమూల్య, గ్రామ పెద్దలు కొలుగూరి సంపత్‌రావు, పబ్బ సమ్మయ్య, దోబిలి కోటి, పబ్బ ఓదేలు, మోరే మొగిలి, బ్రహ్మం, ఆలయ సిబ్బంది, శ్రవణ్, ,నిమ్మల రాజు, భజన మండలి బృందం తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలను పరిష్కరించాలి

### టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య
### ములుగు జిల్లా జిల్లా కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-ములుగు

వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలను పరిష్కరించాలనీ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆదేశానుసారం జిల్లా కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ను కలిసి వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. వసతి గహాల్లో ఉంటూ చదువుకుంటున్నా లక్షలాదిమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూను స్వాగతిస్తున్నామని, సంక్షేమ వసతి గృహాల బలోపేతానికి బీజం పడిన నేపథ్యంలో వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వం ఇచ్చిన కొత్త మెనూ ప్రకారం ఎన్ని గ్రాములు, ఎంత ధర తెలియకుండా రోజువారి మెనూ అమలు చేయడం అసాధ్యం అన్నారు. కొత్త మెనూలోని వస్తువులన్నీ టెండర్ ద్వారా సరపరా చేయాలని, మెనుకు తగినట్టు వంట పాత్రలను సమకూర్చాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ బీసీ వసతిగహ సంక్షేమ అధికారులు కె సరిత, జి ప్రశాంత్, రంగారావు, చక్రవర్తి, మానస, రేణుక, శ్రీలత, ఓదెమ్మ నాగరాజు, గంగు నాయక్, హీరులాల్, సతీష్, బ్రహ్మచారి, కుమారస్వామి, ప్రతాప్, రవి పాల్గొన్నారు.

## రైతుల పట్ల సద్బుద్ధి ప్రసాదించాలి

### టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-ములుగు

లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, మడతనపల్లి మోహన్,గడ్డమిది భాస్కర్, బుల్లెట్ ఓదెలు మోరే రాజన్న, కవ్వంపల్లి బాబు ములుగు జిల్లా నాయకులు జన్నారపు శ్రీను పసుల కార్తీక్ అనుముల సురేష్, పూర్ణ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్ సంబరాల్లో రాజుపేట విద్యార్థులు

నవతెలంగాణ-మంగపేట

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి 16వరకు ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సంబరాలలో మండలంలోని రాజుపేట జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయుడు జి శ్రీనివాస్ తెలిపారు. ములుగు జిల్లా నుండి మొత్తం 12 మంది విద్యార్థులు సైన్స్ టాలెంట్ టెస్ట్ సంబరాలకు ఎంపికయ్యారని అందులో రాజుపేట జెడ్పీ పాఠశాలకు చెందిన తెలుగు మీడియం విద్యార్థులు ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలలో పరీక్షలు రాసి క్విజ్ పోటీల్లో పాల్గొని ప్రయోగపూర్వకంగా ప్రయోగాలు చేసి సైన్స్ పరిజ్ఞానాన్ని సంపాదించడమే కాక ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను జ్ఞాపకాలను తమ పాఠశాల విద్యార్థులు అందుకున్నారని తెలిపారు. సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో పాల్గొని తిరిగి వచ్చిన విద్యార్థులను ములుగు డీఈవో పానినితో రాజుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించినట్లు శ్రీనివాస్ వెల్లడించాడు.

## శ్రీపాదరావు విగ్రహానికి వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రెండో విడత దళితబంధు పథకం నిధులు విడుదల చేసి అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైతుబంధు సాధన సమితి నాయకులు మండలంలోని కొయ్యూరు గ్రామంలో శ్రీపాద రావు విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్రీజింగ్లో ఉన్న రెండో విడత దళితబంధు నిధులు వేంటనే విడుధల చేయాలని, బిసిబంధు నిధులు పెంచుతూ కొనసాగించాలన్నారు. అర్హులైన వికలాంగులకు ఉపాధి కోరకై ప్రత్యేక నిధులు కేటాయిస్తు మంజురు చేయాలని కోరారు. కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు నౌళ్ల సంపత్‌మహారాజ్, జక్కు శ్రావణ్, మండల కన్వీనర్ నార రమేష్, వేల్పుల వెంకటేష్, దామెర ముత్తయ్య, లచ్చన్న, సురేష్, పెద్ద సమ్మయ్య, శంకర్ పాల్గొన్నారు.



## ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-టేకుమట్ల

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్‌గౌడ్ సమక్షంలో టేకుమట్ల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. టేకుమట్ల మండల అధ్యక్షుడిగా శాస్త్రాల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా నాంపెల్లి వీరేశం ఎన్నికయ్యారు.

## అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలి

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలోని రెండో అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్‌ను ఎంఎస్ఎఫ్ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాల్‌పల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ జిల్లా నాయకులు రామ్ చందర్ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, శిథిలావస్థలో ఉన్న రేకుల షెడ్డులో నుంచి అన్ని వసతులు అనుకూలంగా ఉన్న బిల్డింగులోకి మార్చాలని కోరారు.కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రం లోని వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను వైద్య సిబ్బంది అధ్వర్యంలో మంగళవారంఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన వేడుకల సందర్భంగా వైద్యాధికారులు సతీష్, హన్మంతరావులు కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మి, స్వాతి, మెర్సీ, రాణి, ఆశలత, వినీల, రమాదేవి, శాంత, స్వరూప రాణి, జ్యోతి, బైరపాక శ్రీనివాస్, దేవరాజు, ఉపేందర్, స్వాతి, నరేష్, రవి, మునేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేలవంచను సందర్శించిన బిజెపి నాయకులు



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అత్యంత మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన మట్టెవాడ గ్రామపంచాయతీ నేలవంచ ఏజెన్సీ గ్రామాన్ని బిజెపి నాయకుల బృందం మంగళవారం సందర్శించింది. ఏజెన్సీ గ్రామంలో రైతులకు త్రీ-ఫేజ్ కరెంటు మంజూరు కావడంతో పనుల్లో పలు ఆటంకాలు ఏర్పడడంతో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్‌నాయక్ చొరవతో త్వరలో గ్రామంలో త్రీ-ఫేజ్ కరెంటు పనులు ప్రారంభమైతాయని బిజెపి బృందం తెలిపింది. అక్కడికి గిరిజన రైతులతో మాట్లాడారు. పలు సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాంబాబునాయక్, జిల్లా నాయకులు చెల్పూరి వెంకన్న, వాంకుడోత్ మోతీలాల్ నాయకులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుడు శ్రీను కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-గార్ల:

డోర్నకల్ కు చెందిన హమాలీ కార్మికుడు ఈర్ల శ్రీను గార్ల హమాలీ ముఠాలో పనిచేస్తూ గుండె పోటుతో ఇటీవల చనిపోగా మృతుడి కుటుంబానికి తోటి హమాలీ కార్మికులు రూ.16 వేలను మంగళవారం శ్రీను కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సీపీఐ(ఎం) డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పరి శ్రీనివాసరావు, సీఐటీయూ కార్యదర్శి దాసరి మల్లేశం, నాయకులు నవాబ్, వీరన్న, గార్ల మండల కార్యదర్శి అలువాల సత్యవతి, సీఐటీయూ మండల అధ్యక్షులు అంబటి వీరస్వామి, ఎస్.నాగరాజు, హమాలీ మేస్త్రీలు ఉప్పరి మల్లయ్య, దబ్బా ప్రవీణ్ కుమార్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో.. డీఈవో ఆకస్మిక తనిఖీ..



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని జడ్పీహెచ్ఎస్. పోగుల్లపల్లి పాఠశాలలను డీఈవో అంద్రు రవీందర్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాను రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలలో ప్రథమ స్థానంలో నిలుపాలని, దానికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు 28 కి 28మంది 100 శాతం హాజరు కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఎస్.భాస్కర్, సుమన్, డి.సుధాకర్, ఎం.రాజ్‌కుమార్, వి.నర్సయ్య,ఓ సాంబయ్య, ఎం.రాంబాబు, ఎ.వసంత, జె.జుమ్మెలాల్, ఎం.సూరయ్య సీహెచ్. బేబీ, బి. శ్రీలత, ఎం.మాధవి, మదన్మోహన్, టి.బిక్షపతి, పీఎస్ హెచ్ఎం ఇ.చంద్రయ్య ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో.. క్షుద్ర పూజల కలకలం..!

నవతెలంగాణ-గార్ల:

మండలంలో మంగళవారం క్షుద్ర పూజలు కలకలం రేపాయి. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చంద్రగిరి గ్రామానికి వెళ్లే చౌరస్తాలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చేసిన క్షుద్ర పూజల ఆనవాళ్లను సమీప గ్రామాల ప్రజలు గుర్తించడం చర్చనీయాంశంగా మారింది. గుర్తు తెలియని వ్యక్తులు మట్టితో బొమ్మలు చేసి, నల్లకోడి, కొబ్బరి కాయలు, నిమ్మకాయలు, కోడి గుడ్లు, గుమ్మడి కాయలు, కుంకుమ, పసుపుతో పూజలు చేసిన ఆనవాళ్లను చూసి చంద్రగిరి సమీప గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.



### చిద్రం చేసిన జేవీవీ నాయకులు

అశాస్త్రీయ విషయాలను నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దని చంద్రగిరి గ్రామ చౌరస్తా సెంటర్‌లో ఆదివారం రాత్రి జరిగిన క్షుద్ర పూజల ఘటనను జన విజ్ఞాన వేదిక (జేవీవీ) మండల అధ్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భగా ఘటన స్థలానికి వెళ్ళిన జేవీవీ మండల అధ్యక్షులు సుందర్‌కుమార్ క్షుద్ర పూజల ఆనవాళ్లను తొలగించారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి జరిగినా నేటి ఆధునిక యుగంలో క్షుద్ర పూజలు, చేతబడి, బాణామతి వంటి వాటికి చోటు లేదని ఆయన తెలిపారు. ఇటువంటి వాటిని ఎవరు నమ్మ వద్దని, కష్టపడకుండా మనకు ఏదీ రాదని, శ్రమ ద్వారానే సంపదను సృష్టించవచ్చునని, ద్రవ్య నిత్యత్వ నియమం ప్రకారం ద్రవ్యాన్ని సృష్టించడం కాని, నాశనం చేయడం కాని సాధ్య పడదని చెప్పారు. అనవసర అశాస్త్రీయ విషయాలను నమ్మి మనసును కకావికలం చేసుకోని, భయాందోళనకు గురి కావద్దని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం.

నవతెలంగాణ - కురవి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కురవి గ్రామంలో ప్రారంభమైంది. పంచాయతీ కార్యదర్శి ఎస్. విజయలక్ష్మి ఇంటింటి సర్వేలో పాల్గొని మంగళవారం వివరాలు సేకరించారు. ఈసర్వేలో కురవి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్ కుమార్ నారాయణ అధికారులతో కలసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందేలాగా చూస్తామన్నారు. రాబోవు కాలంలో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లుగా ఆయన తెలిపారు. మొదటి దఫా ఇంటి స్థలం ఉన్న పేదవారిని గుర్తించి ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

# లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

నవతెలంగాణ-కురవి:

లగచర్ల గిరిజన రైతుల అక్రమ అరెస్టును ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని శాసన సభలో గళం వినిపించిన బిఆర్ఎస్ శాస నసభ్యుల నినాదాన్ని బేఖాతార్ చేసి సభను వాయిదా వేయడాన్ని నిరసిస్తూ లగచర్ల బాధితులని తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరసనలో భాగంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు, బజ్జూరి పిచ్చిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట లాలయ, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, బాధావత్ రాజునాయక్, నామ సైదులు, బత్తుల వెంకన్న పెద్ది వెంకన్న, మల్లె పాక మధు, ఇరుగు వెంకన్న, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి:**

కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఇనుగుర్తి మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలులో పెట్టారని నిరసిస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు.. మండల కేంద్రంలో మంగళవారం టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పార్టీ కార్యదర్శి గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్, గుండ్రపల్లి దేవేందర్, మంగ్యా నాయక్, పరుపాటి దేవేందర్‌రెడ్డి, ఉమాగాని మల్లయ్య బూర రజినీకాంత్, దేవేందర్, శ్రీను, మనోజ్, వెంకన్న రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**తొర్రూరు:**

కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని తొర్రూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే.అంకూస్, కాలు నాయక్, జనార్ధన్ రాజు, కడెం యాకయ్య, వీరారెడ్డి, రాయశెట్టి వెంకన్న, లేగల వెంకటరెడ్డి, భూసాని ఉప్పలయ్య, మయూరి వెంకన్న, విజయ్ కుమార్, బోలగాని శీను, ధర్మారపు కిరణ్, పినాకపాణి, మంగళపల్లి వినయ్, మేరుగు ప్రకాష్, కళావతి తదితరులు పాల్గొన్నారు.





**కేసముద్రంరూరల్:**

కేసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు .రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని రైతులందరికీ రైతుబంధు వేయాలని సంక్షేమ పథకాలని అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి, మోడెం రవీందర్‌గౌడ్, టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరునాయక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సట్ల వెంకన్న, సర్పంచ్‌లు కొండ్రెడ్డి వాణి రవీందర్‌రెడ్డి, గణపారపు సరిత రమేష్, జరుపుల రాజు, గంధసిరి సోమన్న, పనికర కొమర మల్లు, బీర్రు వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్కే.జానీ బానోతు వెంకన్న అనుబంధ సంఘాల అధ్యక్షులు తరాల సంపత్, అన్నపాక ఎంకన్న, బుర్ర కుమార్, తారాసింగ్, యూత్ నాయకులు శరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.





**గూడూరు:**

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించి రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా గూడూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల నాయకులు భూక్య సురేష్, బోడా ఎల్లయ్య, వల్లపు శ్రీనివాస్, లైన్ తండా అధ్యక్షులు కిషన్, తండా శ్రీహరి, దామర స్టాలిన్, బెజ్జం రమేష్, మాజీ ఉపసర్పంచ్ సురేష్, మర్రిమిట్ట ఉపసర్పంచ్ నాగరాజు, విజయ్, బానోతు హరి, మహేందర్, శ్రీను తంగెళ్ళపల్లి సురేష్, వంగపల్ల మల్లేష్, భిక్షపతి, సంపంగి రాములు పాల్గొన్నారు.

**పెద్దవంగర:**

లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మలు అన్నారు. రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం, థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని వారు నిరసిస్తూ, కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్‌సుధీర్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మాజీ సర్పంచ్‌లు, ధరావత్ భీమానాయక్, చింతల భాస్కర్, నూనవత్ బాలునాయక్, జాటోతు హేమాని, నాయకులు దుంపల సమ్మయ్య, రాసాల సమ్మయ్య, ఎర్ర వెంకన్న, ఆరుట్ల వెంకట్‌రెడ్డి, నిమ్మల విజయ, ఓరిగంటి సోమనర్సయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి, యాకయ్య అశోక్, స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.







**కొత్తగూడ:**

మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ (రైతు రాజ్యం అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిందని ఏద్దేవా చేశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రేవంత్ ప్రభుత్వానికి లగచర్ల గిరిజన రైతుల ఉసురు తాకుతుందని విమర్శించారు. ఈకార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, భూక్య సంతోష్, మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి, వెంకటేష్, మాజ సర్పంచ్ సుగుణకిషన్, సీనియర్ నాయకులు చింత అనిల్, మాలోత్ రావోజీ నాయక్, జిమ్మిడి శ్రీను, బానోతు అశోక్, బాలకొమురు, పెండ్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో వైజ్ఞానిక శక్తిని వెలికి తీయాలి

### చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్

### రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన చిట్యాల విద్యార్థులు



నవతెలంగాణ-పెద్దవంగర:

విద్యార్థుల్లో దాగి ఉన్న వైజ్ఞానిక శక్తిని వెలికి తీయాలని చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలు ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించారు. ఈసైన్స్ సంబరాల్లో భాగంగా చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు లుకేష్, రవి కీర్తన్, వర్షిత్ లను ప్రధానోపాధ్యాయుడు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలన్నారు. నేటి ఆధునిక కాలంలో సైన్స్ టెక్నాలజీ అనేవి మనుషుల జీవితాలలో భాగమయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, కోటేశ్వర్, శివకుమార్, సురేందర్, యుగేంధర్, ప్రభాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ హెల్పర్ల సేవలు అభినందనీయం

### సీడీపీవో కమలాదేవి

నవతెలంగాణ-తొర్రూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు, గర్భిణీలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ హెల్పర్ల సేవలు అభినందనీయమని తొర్రూర్ ప్రాజెక్టు సీడీపీవో కమలాదేవి అన్నారు. మంగళవారం తొర్రూర్ క్లస్టర్ రైతు వేదికలో ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల్లో ఇటీవల పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ హెల్పర్లను శాలువా మెమెంటోతో సత్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 సంవత్సరాల పాటు గర్భిణీ బాలింతలకు, చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వారు అందించిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎసీ డీపీవో ఇందిరమ్మ, విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు సునీత, మల్లీశ్వరి, శ్రీదేవి, విజయ, శోభ, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## కాకతీ కథనభేరి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-బయ్యారం:



ఈ నెల 22 న వరంగల్ లో జరిగే కాకతీ కథనాభేరి సభను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ సంఘ నాయకులు శ్రీకాంత్ నాయక్, బానోతు రవీందర్ నాయక్‌లు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ పథకాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 22 న వరంగల్ కేంద్రంగా జరిగే కాకతీ కథనభేరి బహిరంగ సభను ఉద్యోగులుచ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కావున వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి దేవేంద్రా చారి, సంఘం జిల్లా నాయకులు రవీందర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి దస్తగిరి, సీపీఎస్ ఉద్యోగులు తావు శ్రీనివాస్, రాజు, లావణ్య సుధాకర్, లక్ష్మయ్య, రామేశ్వర్‌రావు, సునీత, వనజ, నాగలక్ష్మి, విజయ, నజీమా, లక్ష్మీనారాయణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## కథన భేరి సభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 22న ఆదివారం వరంగల్ ఇస్లామియా గ్రౌండ్స్ లో లక్ష మంది ఉద్యోగులతో కాకతీయ కథన భేరీ సభను నిర్వహించడం జరుగుతుంది. ఈసందర్భంగా సీపీఎస్ ఉద్యోగులు తహసీల్దార్ కార్యాలయంలో కాకతీ కథన బేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీఎస్, సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు నాగముని, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి



నవతెలంగాణ-గార్ల:

వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేయాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి ఎం.మహేష్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్య లపై సమగ్ర విచారణ చేపట్టి కార్పొరేట్ కళాశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు ఆకాష్, నాగరాజు, సాయి, పవన్ తదితరులు ఉన్నారు.

## చిల్లంచర్ల పాఠశాలలో .. పూర్వ విద్యార్థుల సాయం

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండలంలోని చిల్లంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామస్థుడు మేకల కృష్ణయ్య చొరవతో ప్రస్తుతం 2024-2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినివిద్యార్థులకు ప్రత్యేక తరగతి లకు సాయంత్రం వేళలో స్నాక్స్ అందించుటకు రూ.5వేలు విరాళంగా అందజేశారు. మంగళవారం చిల్లంచర్ల ప్రభుత్వ పాఠశాలలో ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం మంద జయ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సేవలు మా పాఠశాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రామస్తుల సహకారంతో అందజేసిన విరాళాలతో సాయంత్రం వేళల్లో పదో తరగతి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రాయిపెల్లి యాకయ్య సుధాకర్, రవీందర్ శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ -మరిపెడ

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిల్లంచర్ల లో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు రూ.5వేల విలువైన ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్ స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద జయ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్ఫూర్తి సొసైటీ వారు చేసే సహాకారం అభినందనీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రాయిపెల్లి యాకయ్య, సుధాకర్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన బాసిపంగు బొడమ్మ ఇటీవల మృతి చెందగా మృతురాలు కుటుంబానికి మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ మంగళవారం యాభై కేజీల బియ్యాన్ని వితరణగా అందజేసి ధాతృత్వం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పానుగంటి రాధాకృష్ణ, మీగడ శ్రీనివాస్ గణేష్, షఫీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర నాయకులు కట్టె బోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



8

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

## మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని మొండ్రాయికి చెందిన దౌపాటి యాదమ్మ, దౌపాడి కొండయ్య, మల్లెబోయిన అనిల్, రామవరంకు చెందిన మచ్చ లక్ష్మి, మచ్చ శ్రీకాంత్, మచ్చ లక్ష్మయ్య, మందుల ప్రశాంత్, కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన జవ్వాజి వరకుమర్‌లు మృతి చెందగా మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామోజీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రమేష్

**పాలకుర్తి** : పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పాలకుర్తి కి చెందిన పెనుగొండ రమేష్ మంగళవారం హైదరాబాద్‌లో గల పద్మశాలి భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పద్మశాలీల అభ్యున్నతికి పద్మశాలీలందరినీ ఐక్యం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఆర్ఎస్ నిరసనలు







నవతెలంగాణ-కమలాపూర్

లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ సమ్మయ్య, మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశ్వర్లు, కట్కూరి తిరుపతిరెడ్డి, పుల్ల శ్రీనివాస్, మాట్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**దామెర** : లగచర్ల రైతులపై ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు పోలం కపాకర్ రెడ్డి, దాడి మల్లయ్య, దుబాసి అనిల్, నక్క రాజేందర్, ఎడ్ల గోపాల్, రఘుపతిరెడ్డి, శ్రీను తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

**శాయంపేట** : రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించిన విధానానికి నిరసిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్వి నాయకులు కొమ్ముల శివ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, కుతాటి రమేష్, పెద్దిరెడ్డి కష్ణారెడ్డి, అశోక్, ఆదిరెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.

**నడికూడ** : లగచర్ల రైతన్నలను కాపాడాలని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, నాయకులు సాంబశివరెడ్డి, నాగిరెడ్డి, రాజిరెడ్డి, వెంకటేశ్వర్లు, రేవంత్, శివ, సుధాకర్, అఖిల్, అధ్యక్ష కార్యదర్శులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హసన్‌పర్తి** : లగచర్ల రైతుల చేతులకు సంకెళ్లు వేసి దేశ ద్రోహులుగా చిత్రీకరించడం సిగ్గు చేటని హసన్ పర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బండి రజినీ కుమార్ అన్నారు.రైతన్నలను కాపాడాలని మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ బిఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుగులోతు రాజు నాయక్, చంద్రమోహన్, బోడ యుగంధర్, కర్ణాకర్ రెడ్డి, పాడి మల్లారెడ్డి, నద్దునూరి నాగరాజు, పోతరాజు ప్రభాకర్ ,పోతరాజు చిన్నస్వామి, వెలిగేటి రాజారెడ్డి ,బండి సాంబయ్య, గరిగ మురళి తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు** : లగచర్ల ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేయడం సిగ్గుచేటని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లేత ఆకుల సంజీవరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా ఆత్మకూరు మండలంలోని గుడెప్పహడ్ గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లోజు కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, పాపాని రవీందర్, మాజీ కో-ఆప్షన్ అంకుష్, మాజీ సర్పంచ్‌లు కమలా రాజేశ్వరరావు, మనోహర్, మధుకర్, బిక్షపతి, గణేష్ పాల్గొన్నారు.

**లింగాలఘణపురం** : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించిన అమానవీయ అణిచివేత కు నిరసనగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు చౌదరపల్లి శేఖర్, గండి యాదగిరి, భాగ్యలక్ష్మి, కేమిడి యాదగిరి, రేగు శ్రీశైలం, కనయ్య , ఎడ్ల రాజు ,కష్ణ, చంద్రయ్య నర్సిరెడ్డి, శ్రీనివాస్, మండల ముఖ్య తదితరులు పాల్గొన్నారు.

**జఫర్‌గడ్** : రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుండి లగచర్ల రైతులను కాపాడాలని మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ కు బీఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కడారి శంకర్, నాయకులు వింతల రాజ్ కుమార్, కొత్వాల కుమార్, ఎండి.నజీర్, మారపల్లి కరుణాకర్, గోలి కవిత, సోమిరెడ్డి, సింగారపు శ్రీధర్, నరేష్, కొంతం నగేష్, సంతోష్, కష్ణమూర్తి, కాటకృష్ణ పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘన్‌పూర్** : లగచర్ల రైతులకు సంఘీభావంగా మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసి మారపాక రవి, ఇనుగాల నర్సిం హరెడ్డి, బంగ్లా శ్రీనివాస్, అక్కిరెడ్డి ఆగారెడ్డి, రాజు, సురేష్, పులి శ్రీని వాస్, కుంభం కుమార్, లకావత్ చిరంజీవి, గుర్రం శంకర్, మారేపల్లి ప్రసాద్, గుం డె మల్లేష్, నరేందర్,బాబు, రవి, జింక పరమేశ్, భిక్షపతి, హీరా సింగ్, పాల్గొన్నారు.









## కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల మండల కేంద్రం చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త జవ్వాజి వరకుమార్ అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆయన పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**లింగాలఘణపురం** : మండలంలోని నెల్లుట్లకు చెందిన పసుల నర్సయ్య ఆకస్మికంగా మతి చెందాడు . కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ డైరీ జిల్లా ఉపాధ్యక్షులు దామెర నాగరాజు , ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ మంగళవారం వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితోపాటు మండల నాయకులు నర్సింగ కిరణ్, ఎనగందుల భాస్కర్ ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షులు ఎడ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న నగదు, విలువైన పత్రాలను బాధితునికి అందించిన పోలీసులు

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి రిలీఫ్ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి నర్సక్కపల్లి గ్రామానికి ఆటోలో బయలుదేరి రాగా. పరకాలలో బ్యాగు మర్చిపోయి ఆటో దిగినాడు. ఆ తర్వాత ఆటో వెళ్లిపోగా అతడు తన బ్యాగ్ ఆటోలో ఉన్నట్టు గుర్తించి. పరకాల పోలీసు వారిని సంప్రదించగా పరకాల పోలీసు వారు సీసీ కెమెరాలను ఉపయోగించి ఆటోను ట్రేస్ చేసి ఆ ఆటోలో ఉన్న బ్యాగును అందులో ఉన్న 30000 రూపాయల నగదు, విలువైన పత్రాలను బాధితునికి తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా రాజు పరకాల పోలీసు వారికి తన కృతజ్ఞతలు తెలిపారు.



## అభివృద్ధి పనుల కోసం నిధుల కేటాయింపు

### నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి లోని అన్ని డివిజన్ లలో వివిధ అభివృద్ధి పనుల కోసం నిధుల కేటాయిస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు .మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్‌లో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్రిస్మస్ ఏర్పాట్లతో పాటు వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వివిధ అభి వృద్ధి పనుల నిమిత్తం 66 డివిజన్ల కు చెందిన కార్పొ రేటర్లకు రూ. 30 లక్షల చొప్పున కేటాయించిన పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని, బల్దియా పరిధిలో గల అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితి గతులు, వాటి పురోగతిని అడిగి తెలుసుకొని వేగవంతంగా పూర్తి చేసేలా ఆదేశించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా నగర వ్యాప్తంగా 66 డివిజన్‌లలో బల్దియా తరపున విస్తృతం గా ఏర్పాట్లు చేయాలని, నగర వ్యాప్తం గా ఉన్న 105 చర్చిలను విద్యుదీకరించడంతో పాటు చర్చి ఆవరణ లో శానిటేషన్ నిర్వహణ పక్కాగా జరిగేలా వివిధ విభాగాలు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయాలన్నారు. .ఈకార్యక్రమంలో ఎస ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, ఇన్‌ఛార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు మహేందర్, సంతోష్ బాబు, శ్రీనివాస్, జేఏవో సరిత తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో.. అల్పాహారం..



నవతెలంగాణ-సంగెం.

బడీడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా ప్రభుత్వ పాఠశాలలో సత్య సాయి సేవా ట్రస్ట్ స్వచ్ఛందంగా విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు ముందుకొచ్చింది. ఈక్రమంలో మండలంలోని తిమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు చొరవతో సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం పూట విద్యార్థులకు వివిధ రకాల వంటకాలతో అల్పాహారాన్ని అందించడం ప్రారంభించారు. ప్రతిరోజు అల్పాహారాన్ని అందిస్తుండటంతో విద్యార్థులు ప్రార్థన సమయానికి ముందే అధిక సంఖ్యలో హాజరవుతుండడం విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో సత్యసాయి ట్రస్ట్ నుండి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయులు వేణుగోపాల్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### మండల ప్రత్యేకాధికారి ఎం.నీరజ

నవతెలంగాణ-పర్వతగిరి

పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మండల



ప్రత్యేక అధికారి ఎం.నీరజ తెలిపారు. మండలం లోని చింతనెక్కొండ లో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా పిల్లలకు, గర్భిణులకు, తల్లులకు పౌష్టికాహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృతం, మధ్యాహ్న భోజనం సకాలంలో అందించాలని సూచించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను, వాటి వివరాలను నేరుగా అడిగితెలుసుకున్నారు. సర్వేను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మామిడి సరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

ధర్మసాగర్ 60 ఎంఎల్‌డి వద్ద నిర్వహణ పనులు కొనసాగుతున్న దృష్ట్యా రెండు రోజులపాటు (బుధ గురు)వారాల్లో నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్‌మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ పరిధిలోని ప్రాంతాలైన రాంపూర్, మడికొండ , కడిపికొండ, భట్టుపల్లి, కరీమాబాద్, ఉర్సు, శంభునిపేట, శివనగర్, రంగశాయిపేట, ఖిలావరంగల్, మామునూరు, నాయుడు పెట్రోల్ పంపు ప్రాంతం, తిమ్మాపూర్, నక్కలపల్లి, రాంగోపాల్ పూర్, సింగారం, దూపకుంట, వసంతపూర్ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని కావున ఆయా ప్రాంత ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల19న ఎస్సీ సంఘ నాయకులు హాజరు కావాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ డిసెంబర్ 19న విచా రణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం వరంగల్ జిల్లా పరిధిలో బహిరంగం గా విచారణ చేపట్టేందుకు డిసెంబర్ 19 (ఉమ్మడి వరంగల్) న హనుమకొండ జిల్లాకు వస్తున్నారని, వరంగల్ జిల్లాలోని ఎస్సీ కులాల సంఘ నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హను మకొండ జిల్లా కలెక్టర్ కార్యా లయం నందు డిసెం బర్ 19 న హాజరై తమ తమ వినతులు ఇవ్వాలని, షెడ్యూల్ కులాల సంఘ నాయకులను కోరారు. ఈయొక్క విచారణ ఈనెల 19న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యా లయంలో విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వినతులు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

## సూర్యాపేట తండాలో.. క్రిస్మస్ వేడుకలు..

నవతెలంగాణ - చెన్నారావుపేట



మండలం లోని సూర్యాపేట తండాలో క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ప్రొస్టేట్ చైర్మన్ రెవ ఇ.సహెూదర్ ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులు క్యాండిల్స్ వెలిగించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ గీతాలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈకార్యక్రమంలో వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్ గౌడ్, స్వప్న, లావణ్య, గోపు శ్రీనివాస్ రెడ్డి, మిషన్ అండ్ ఇవాంజలిజం సెక్రటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేశి రంజిత్, మైత్రి ట్రెజరర్ ఆకుల శుభాషిణి, మర్రి రమేష్, సుభద్ర, అభినయ, భద్రు, నాగు, జయరాం, శ్రీను, దేవేందర్, అభిలాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

### రైతుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

### తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

లగచర్ల రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం కాశిబుగ్గ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే నరేందర్ నిరసన వ్యక్తం చేసి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టడమే కాకుండా వారిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలులో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్లి రవి మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కార్మికుల పక్షాన కొట్లాడుతాం

### మాజీ ఎమ్మెల్యే నరేందర్

ఆజంజాహి మిల్లు కార్మిక భవనం విషయంలో కార్మికులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఏకార్మికుడు అమ్మితే కార్మిక భవన్ స్థలాన్ని ఓం నమశ్శివాయ కొన్నారో స్పష్టం చేయాలని, ఈస్థలం విషయంలో గతంలో బీఆర్ఎస్ పార్టీని బదనాం చేశారని, ఇప్పుడు పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతుంది ఎవరో ప్రజలు గమనించాలన్నారు.

**చెన్నారావుపేట:**

తెలంగాణలో లాఠీరాజ్యం.. లూటీ రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంను సమర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**సంగెం:.**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు భారత





రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రైతన్నలను కాపాడాలని వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని వినతి పత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, మాజీ సర్పంచ్‌లు పూలు సాగర్‌రెడ్డి, బొంపెల్లి జయశ్రీ, దిలీప్ కుమార్, గుండేటి బాబు, ఇజ్జగిరి స్వప్న అశోక్, దొనికెల రమ శ్రీనివాస్, వాసం రజిత సాంబయ్య, గన్ను శారద సంపత్, మెరుగు వీరేశం, యూత్ నాయకులు యార బాలకృష్ణ, పెండ్లి పురుషోత్తం, మైముద్దీన్, జున్న రాజు యాదవ్, నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**వర్ధన్నపేట:**

వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. వర్ధన్నపేటలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూళ్ల కుమార స్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించిన తీరును నిరసిస్తూ ప్రభుత్వ నిరంకుశ అవమానీయ, అణచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని





డిమాండ్ చేస్తూ వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నెక్కొండ:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి రైతులనే నిర్బంధించి జైళ్లలో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, లగచర్ల రైతులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని టిఆర్ఎస్ నాయకులు అన్నారు. నెక్కొండలో అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేతను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో న్యాయవాది రమేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ రమేష్‌నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, భిక్షపతి, సురేష్, సారంగం వెంకటేశ్వర్లు, సాంబయ్య, ప్రభాకర్, రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లి:**

లాగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి అక్రమంగా అరెస్ట్ చేసి రైతుల చేతులకు బేడలు వేసి దేశద్రోహం చేసినట్టుగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను అవమానంగా అరెస్టు చేసి ఎన్నో విధాలుగా హింసలు పెట్టి రైతులపై రజాకార్ల అక్రమాలను సృష్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బూడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందే శ్రీలత







శ్రీనివాస్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగా చారి, నాగవెల్లి శ్రీనివాస్, బొట్ల పవన్, మామిండ్ల మోహన్‌రెడ్డి, సాంబయ్య, మోహన్, మాజీ సర్పంచ్‌లు కుమారస్వామి, నరహరి, సాంబయ్య రాజు, ప్రకాష్, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**గీసుకొండ:**

రైతన్నల చేతులకు సంకెళ్లు వేసి అక్రమంగా జైలుకు తరలించిన కాంగ్రెస్ మొండివైఖరి ఖండించడానికి మేధావులు, విద్యావంతులు అంతా కలిసి రావాలని గీసుకొండ మాజీ జడ్పీటీసీ పోలిస్ ధర్మరావు అన్నారు. లగచర్ల రైతుల అరెస్టులకు నిరసనగా గీసుకొండ మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో చల్ల వేణుగోపాల్‌రెడ్డి, మురళి, ప్రకాశ్, ముంత రాజయ్య కట్టయ్య, నాగేశ్వర్‌రావు, రఘు, సిరిసే శ్రీకాంత్, కోట ప్రమోద్, రాజు, రవి, రాజేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆజాంజాహి కార్మిక భవన స్థలం జోలికొస్తే ఊరుకోం..

### వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్‌రావు

### కూల్చిన కార్మిక భవన స్థలాన్ని పరిశీలించిన పార్టీలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆజాంజాహి మిల్లు కార్మిక భవన స్థలం జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు హెచ్చరించారు. ఆజాంజహి కార్మిక భవన స్థలం కబ్జాను ఖండిస్తూ మంగళవారం వివిధ పార్టీల నాయకులు ఘటన స్థలానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో పేద ప్రజల పొట్టలు కొడుతుంటే జిల్లా మంత్రి కార్మిక భవన స్థలం కబ్జాను సమర్థిస్తూ 3000 మంది కార్మికుల పొట్టగొడుతున్నారన్నారు. గత 75 సంవత్సరాలుగా వరంగల్ కార్మికుల సభలు, సమావేశాలకు వేదికగా నిలిచిన ఆజాంజాహి మిల్ కార్మిక భవనం కబ్జాకు గురికావడం బాధాకరమన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మిక భవనం కబ్జాకు గురి కావడంతో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వారికి అండగా ఉండి ఇప్పుడు కబ్జాలకు పాల్పడ్డ వ్యక్తుల పంచన చేరి ఏకంగా భవన నిర్మాణ భూమి పూజకు రావడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పైసలకు లాలూచీపడ్డ లీడర్లను ప్రజలు తన్ని తరిమేయాలన్నారు. నాయకులు తప్పు చేస్తే సరిదిద్దే అధికారం ప్రజలకు ఉందన్నారు. ఈకార్యక్రమంలో బల్దియా మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, జిల్లా మాజీ అధ్యక్షుడు వంగల సమ్మిరెడ్డి సీనియర్ నాయకులు రత్నం సతీష్ షా, సముద్రాల పరమేశ్వర్, భాకం హరిశంకర్, తాబేటి వెంకన్నగౌడ్, సిద్ధం నరేష్, రంజిత్,




మహేష్, కుమార్, రఘునారెడ్డి, మురళీకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ఎంసీపీఐ, లిబరేషన్ పార్టీల ఆధ్వర్యంలో..

ఆజాంజాహి మిల్లు కార్మిక భవనం కూల్చిన స్థలాన్ని మంగళవారం ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దరపు రమేష్, సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడు అక్కనపెల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. కూల్చిన స్థలంలోనే నూతన కార్మిక భవనాన్ని నిర్మించే వరకు పోరాడుతామన్నారు.



## మహిళలను వేధిస్తే చట్టపరమైన చర్యలు

### మట్టేవాడ సీఐ గోపి

నవతెలంగాణ-వరంగల్

మహిళలను వేధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మట్టేవాడ సీఐ గోపి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్‌లో పోలీస్ డిపార్టుమెంట్ నుండి షీ టీం, భరోసా కేంద్రం నుండి విచ్చేసిన సిబ్బంది ఆశా కార్యకర్తలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ గోపి మాట్లాడుతూ షీ టీం లక్ష్యాలు వరంగల్ జిల్లాలో సక్రమంగా నిర్వహిస్తున్నామని ఎవరైనా 18 ఏళ్ల పైబడిన స్త్రీలకు ఉద్యోగంలో, వ్యాపారంలో, గృహములో, వివిధ సందడి కార్యక్రమాల్లో ఎలాంటి వేదింపులకు గురి చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నామని తెలిపినారు. నేటి వరకు 250 మంది కేసులను పెట్టినామని తెలిపారు. స్త్రీలు ఎలాంటి సమస్య అయినా పోలీసుల సహాయంతో వారి వ్యక్తిత్వా న్ని, గౌరవాన్ని పొందదానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ఎస్సై విటల్, వంశీకృష్ణ, భరోసా కౌన్సిలర్ సుమలత, సపోర్టింగ్ స్టాఫ్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ - పర్వతగిరి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ గోపనపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మిట్టపెల్లి నాగార్జున కోరారు. నాయకులు గ్రామంలోని ప్రాథమిక వ ఉన్నత పాఠశాలలను మంగళవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యహ్నం భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, మెనూ ప్రకారమే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కోరారు. అనంతరం పాఠశాలలో వంట గదుల నిర్మాణం గురించి పాఠశాల యాజమాన్యం కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా వంట గదుల సమస్యను ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా పని చేస్తామని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు, యూత్ అధ్యక్షులు కారింగుల రాము, లోకేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద రవీందర్, కాంగ్రెస్ నాయకులకు గొల్లపల్లి తిరుపతి, ఆకుల సతీష్, గుండమల సుధాకర్, జన్ను నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### కలెక్టర్‌కు టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా వినతి

నవతెలంగాణ-వరంగల్

ప్రజా పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా టీచర్లకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ, విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన చాలా హామీలు నేటికీ నెరవేర్చకపోవడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు ఏళ్ళు పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని ఆలేఖలో డిమాండ్ చేశారు. జీవో317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని భేషరతుగా సొంత జిల్లాలకు పంపాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్‌సీ అమలు చేస్తామన్న, సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్, ప్రధాన కార్యదర్శి



ఈదుల వీరాస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు జె.స్వామి, ముజాయిద్ ఆలీ, జిల్లా కార్యదర్శులు బెల్లంకొండ పూర్ణ చందర్, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.పూజారి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యామంత్రిని నియమించాలి

- పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

విద్యాశాఖకు మంత్రిని నియమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్లు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని విమర్శించారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరారు. విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, ఎస్ అనిల్, ఎమ్ నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కాంపాటి పృథ్వీ, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు వి వెంకటేష్, రాకేష్, సీతారాం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విమానాల్లో నకిలీ బాంబు బెదిరింపులకు

- రూ. 1 కోటి జరిమానా, ప్రయాణాలపై నిషేధం : కేంద్రం కొత్త నిబంధనలు



**న్యూఢిల్లీ :** విమానాల్లో నకిలీ బాంబు బెదిరింపు నేరాలపై కేంద్రం కొరడా ఝులిపించింది. ఈ నేరాలకు పాల్పడే వారికి రూ. 1 కోటి వరకూ జరిమానా విధించే విధంగా ఎయిర్ క్రాఫ్ట్ (సెక్యూరిటీ) రూల్స్ 2023ను సవరించింది. 'ఎయిర్ కాఫ్ట్, ఏరో డ్రోమ్, పౌరవిమానం యొక్క భద్రత, రక్షణకు హాని కలిగించే విధంగా తప్పుడు సమాచారాన్ని సృష్టించడం, వ్యాప్తి చేయడం శిక్షార్హమైనది' పేర్కొంది. సాధారణ ప్రజలు, ప్రయాణీకులు, విమాన సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బందిలో భయాందోళనలు కలిగించడం, పౌర విమాన కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం కూడా శిక్షార్హమైన నేరాలుగా స్పష్టం చేసింది. అలాగే కొత్తగా పొందుపర్చిన నిబంధన 29ఎ ప్రకారం, ఇలాంటి వ్యక్తులకు లేదా సమూహాలకు విమాన ప్రయాణం నిషేధం విధించే అధికారాన్ని డైరక్టర్ జనరల్‌కు కట్టబెట్టింది. ఈ మేరకు ఈ నెల 16న కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇటీవల కాలంలో విమానాలకు బాంబు బెదిరింపులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్‌లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 14 వరకూ విమానయాన సంస్థలకు మొత్తంగా 999 నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. కేవలం అక్టోబర్ నెలలో 666 బెదిరింపులు వచ్చాయి. అయితే వీటిలో ఇప్పటి వరకూ ఇద్దర్ని మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకోగలిగారు. ఇందుకు ఇప్పటి వరకూ ఉన్న నిబంధనలే కారణమని పోలీసులు వివరణ ఇస్తున్నారు.

## మహీంద్రా ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్ యూవీల్లో డాల్బీ అట్మాస్

**నవతెలంగాణ - హైదరాబాద్**

లీనమయ్యే వినోద అనుభవాల్లో అగ్రగామిగా ఉన్న డాల్బీ లేబొరేటరీస్ సహకారంతో తన ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎసయూవీలు - 'బీఈ 6' మరియు 'ఎక్స్‌ఈవీ 9ఈ'లో డాల్బీ అట్మాస్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని మహీంద్ర ప్రకటించింది. రెండు బ్రాండ్ల మధ్య ఈ సంచలనాత్మక సహకారం సరికొత్త మైలురాయిని నెలకొల్పగా, డాల్బీ అట్మాసన్ను ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎసువిలలో అందుబాటులోకి తీసుకువచ్చిన మొదటి భారతీయ వాహన తయారీ సంస్థగా మహీంద్రా నిలిచింది. వినియోగదారులు బీఈ 6, ఎక్స్‌ఈవీ 9ఈలో ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్తో అనుసంధానమై ఉన్న గానా ద్వారా తమకు ఇష్టమైన పాటలను డాల్బీ అట్మాస్ లో ఆస్వాదిం చవచ్చు. డాల్బీ అట్మాస్ బీఈ 6, ఎక్స్ ఈవీ 9ఈ పరిమితుల్లో అసమానమైన శ్రవణ అనుభవాన్ని అందిస్తుంది. అదే విధంగా ఆ అనుభవాన్ని సోనిక్ స్టూడియో అనుభవంగా మారుస్తుందని డాల్బీ లేబొరేటరీస్ సీనియర్ డైరెక్టర్, కమర్షియల్ పార్టనర్షిప్స్- కరణ్ గ్రోవర్ పేర్కొన్నారు.

## దుబాయ్ లో పండుగ సీజన్ 2024

**నవతెలంగాణ - హైదరాబాద్**

శీతాకాలం కోసం ప్రత్యామ్నాయ వండర్ ల్యాండ్ గా ప్రసిద్ధి చెందిన దుబాయ్ ప్రత్యేకమైన పండుగ కార్యక్రమాలతో పాటు అనేక రకాల వసతి మరియు భోజన ఎంపికలను అందిస్తుంది. బహుమతుల కోసం షాపింగ్ చేసినా, ఐకానిక్ ల్యాండ్మార్గాలను అన్వేషించినా, బీచ్ రోజులు గడిపినా లేదా ఎడారి మాయాజాలాన్ని ఆస్వాదించినా, దుబాయ్ లో పండుగ సీజన్ మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. సందర్శకులు ఎండ వాతావరణంతో పాటు వారికి ఇష్టమైన అన్ని పండుగలను ఆస్వాదించవచ్చు. ముఖ్యంగా, దుబాయ్ లోని అనేక హోటళ్లు, రెస్టారెంట్లు పండుగ సీజన్లో ప్రత్యేక మెనులను అందిస్తాయి. రోస్ట్ టర్కీలు, మిన్స్ పైస్, యూల్ లాగ్లు, సొగసైన సెట్టింగ్ లో ఇతర సాంప్రదాయ ట్రీట్లతో సహా క్లాసిక్ ఫేవరెట్లతో భోజన ప్రియులను ఆకట్టుకుంటాయి. దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ 30వ ఎడిషన్ 6 డిసెంబర్ 2024 నుండి 12 జనవరి 2025 వరకు జరుగుతుంది. ఈ 38- రోజుల పండుగలో ఇతర ముఖ్యాంశాలు డ్రోన్ ప్రదర్శనలు, బాణసంచా ప్రదర్శనలు, లైట్ ఆర్ట్ ఇన్స్టాలేషన్లు ఎన్నో కనువిందు చేస్తాయి.

## విజయవంతంగా సాగిన హెచ్‌సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్

**నవతెలంగాణ - హైదరాబాద్**

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హెచ్‌సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్ మొదటి ఎడిషన్ 1,266 మంది పురుషులు, 224 మంది మహిళలతో కలిపి 1,500 మందికి పైగా సైక్లిస్టుల ఉత్సాహభరితమైన ఆనందోత్సాహాల మధ్య ఔటర్ రింగ్ రోడ్లో విజయవంతంగా ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో, భారతీయ సైక్లింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హై-ఎనర్జీ ఈవెంట్కు హెచ్‌సీఎల్ గ్రూప్ నుంచి ముఖ్య ప్రతినిధులు, సుందర్ మహాలింగం, అధ్యక్షుడు-స్ట్రాటజీ, హెచ్‌సీఎల్ గ్రూప్ రజత్ చందోలియా, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, బ్రాండ్ స్ట్రాటజీ హెడ్, హెచ్‌సీఎల్ గ్రూపీ హెచ్‌సీఎల్ టెక్ డిజిటల్ బిజినెస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లిబీ హెచ్‌సీఎల్ టెక్ ఎవిపి శివ ప్రసాద్, హెచ్‌సీఎల్ టెక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిర్మలా దాట్ల, సీఎఫ్ఎస్ఐ డైరెక్టర్ వీఎన్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్నవారు కోకాపేట్ కూడలి నుంచి కొల్లూరు జంక్షన్ వరకు సుందరమైన 23 కిమీ మార్గంలో పలు లూప్లలో సైకిల్ తొక్కారు.

## ఎన్ సిఇఆర్ టితో ఫ్లిప్కార్ట్ భాగస్వామ్యం

**నవతెలంగాణ - హైదరాబాద్**

భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సిఇఆర్టీ)తో ఒక ప్రతిష్టాత్మక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ భాగస్వా మ్యం ద్వారా దేశవ్యాప్తంగా ఎన్సిఇఆర్ ప్రచురణల సరసమైన, సౌకర్యవంతమైన లభ్యతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లోని విద్యార్థులు, అభ్యాసకులకు ఫ్లిప్కార్ట్ విస్తృతమైన పరిధిపై ఆధారపడి వీటిని అందించడం చేయనున్నారు. ఈ భాగస్వామ్యం కింద, ఫ్లిప్కార్ట్ తన ఆన్లైన్ మార్కెట్ ప్లేస్ ద్వారా ఎన్సిఇఆరి ప్రచురణల విక్రయం, పంపిణీని సులభతరం చేస్తుంది, ఎన్సిఇఆరిచే నియమించబడిన అధీకృత అమ్మకందారుల ద్వారా ఎక్కువ లభ్యతను నిర్ధారిస్తుంది. విద్యకు అవకాశాలను ప్రజాస్వామీకరించడం, దేశవ్యాప్తంగా సమ్మిళిత అభ్యాస అవకాశాలను ప్రోత్సహించాలనే భారత ప్రభుత్వ మిషన్ను సంపూర్ణం చేయడం లక్ష్యంగా అవగాహన ఒప్పందం (ఎంఓయు) భాగస్వామ్యం చేసుకోంది.

# నయా ఉదారవాదాన్ని నిరోధించే సాధనం

### బహుళ ధృవ ప్రపంచ నిర్మాణమే లక్ష్యం : 20ఏండ్ల అల్బా-టీసీపీ ప్రస్థానం..



బహుళ ధృవ ప్రపంచ నిర్మాణమే లక్ష్యంగా అల్బా-టీసీపీ (బొలివారియన్ అలయన్స్ ఫర్ ది పీపుల్స్ ఆఫ్ అవర్ అమెరికా-పీపుల్స్ ట్రేడ్ (ట్రియటీ) ఏర్పడింది. ఇది ప్రజల కోసం వారి ప్రయోజనాల కోసం ఏర్పడిన కూటమి మాత్రమే, అంతేకానీ ఆధిపత్య రాజకీయ, ఆర్థిక సంపన్నుల కోసం ఏర్పడింది కాదని అల్బా-టీసీపీ కార్యదర్శి జార్జి అరెజా వ్యాఖ్యానించారు. మరే అంతర్జాతీయ సంస్థ మాదిరిగా కాకుండా ఈ సంస్థ నిర్దిష్ట కార్యాచరణ ద్వారా తన ప్రధాన లక్ష్యాలను నెరవేరుస్తోంది, విజయాలను సాధిస్తోంది. ప్రజలు, వారి సంక్షేమం ఈ సంస్థ కీలక లక్ష్యంగా వుంది. ప్రపంచంలో మరే కూటమి ఈ రీతిన లేదు. పెట్టుబడిదారీవాదానికి, నయా ఉదారవాదానికి కచ్చితమైన ప్రత్యామ్నాయ ప్రతిపాదనే ఈ కూటమి అని వెనిజులా అధ్యక్షుడు చావెజ్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సి వుంది.

ఈ ప్రాంతీయ సమగ్ర యంత్రాంగం ఏర్పడి ఇప్పటికి 20ఏళ్లు పూర్తయ్యాయి. "మనందరం సమైక్యంగా వుండాలన్న భావనను అర్థం చేసుకోలేకపోతే ఏ దేశాలైనా అవి ఎంత పెద్దవైనా సరే స్వతంత్రంగా, సంపద్వంతంగా వుండలేవు. బహుళ ధృవ ప్రపంచానికి ఇది చాలా అవశ్యం. లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు కలిపితే అత్యంత శక్తివంతమైన ధృవాల్లో ఒకటిగా వుంటాయి." అని అరెజా వ్యాఖ్యానించారు. అప్పటి క్యూబా అధ్యక్షుడు ఫైడెల్ కాస్ట్రో, వెనిజులా అధ్యక్షుడు హ్యూగో చావెజ్‌లు సంయుక్త డిక్లరేషన్‌పై సంతకాలు చేయడం ద్వారా 2004 డిసెంబరు 14న అల్బా-టిసిపిని క్యూబా రాజధాని హవానాలో ఏర్పాటైంది. పది సభ్య దేశాలు కాగా, నాలుగు దేశాలు ప్రత్యేక అతిథి దేశాలుగా వున్నాయి. ఈ సందర్భంగా అరెజా ఒక సందేశం విడుదల చేశారు. ఈ 20ఏళ్ళ కాలంలో ఈ కూటమిలోని సభ్య దేశాలైన వెనిజులా, బొలీవియా, ఈక్వెడార్, హోండూరస్, నికరాగ్వా, క్యూబాలు సామ్రాజ్యవాద శక్తుల కుట్రలు, కుతంత్రాలకు బలయ్యాయి. సామ్రాజ్యవాద దేశాల ఆంక్షలు, జోక్యందారీ విధానాలతో ఈనాటికీ అనేక ఇక్కట్లు పడుతున్నాయని ఆ సందేశం పేర్కొంది. అల్బా-టిసిపి 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక టెలివిజన్ కార్యక్రమంలో అరెజా మాట్లాడారు. బహుళ ధృవ ప్రపంచాన్ని మరింత సంఘటితం చేసేందుకు ప్రజలకు ఈ సంస్థ మార్గాన్ని సుగమం చేసిందన్నారు.

మరింత మెరుగైన పంథాను మానవాళి ఎంపిక చేసుకోగలదని అల్బా-టీసీపీ ధృఢంగా విశ్వసిస్తుందని చెప్పారు. మన ప్రజలకు అంతిమ లక్ష్యం బహుళ ధృవ ప్రపంచ ఏర్పాటేనని స్పష్టం చేస్తోందన్నారు. ప్రజల సుఖ సంతోషాల కోసం అవసరమైన రాజకీయ, ఆర్థిక శక్తి సామర్థ్యాలను మనం సముపార్జించుకోవాల్సి వుందన్నారు. గాజాలో, లెబనాన్‌లో ఇజ్రాయిల్ మారణహోమాన్ని, ఊచకోతను వెంటనే ఖండించిన అంతర్జాతీయ సంస్థ అల్బా-టీసీపీనే అని అరెజా చెప్పారు.

**శాశ్వత అతిథిగా పాలస్తీనా**

20ఏళ్ళ ప్రస్థానానికి గుర్తుగా సామాజిక ఉద్యమాలు, రాజకీయ పార్టీలు, దేశాధినేతలందరూ కారకస్‌లో ఈ నెల 154న సమావేశమయ్యారు. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రత్యామ్నాయ అభివృద్ధి పంథాలను కోరుకుంటున్న దేశాల మధ్య సంఘీభావం ప్రాముఖ్యతను ఈ సమావేశం నొక్కి చెప్పింది. సామ్రాజ్యవాద దాడులకు వ్యతిరేకంగా పోరాడే ప్రజల మధ్య ఎలాంటి హద్దులు లేని సమైక్యత, సంఘీభవం అవశ్యమని స్పష్టం చేసింది. పాలస్తీనాను కూడా సోదర దేశంగా తమలో చేర్చుకున్నట్లు ప్రస్తుత సమావేశంలో ప్రకటించారు. శాశ్వత అతిథిగా చేర్చారు. ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించారు. పాలస్తీనియన్ల ఊచకోతను వారు తీవ్రంగా ఖండించారు. అక్రమంగా భూభాగాలను ఇజ్రాయిల్ ఆక్రమించుకోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా పాలస్తీనా వ్యవహారాల సలహాదారు రియాద్ అల్ మల్కి మాట్లాడుతూ, న్యాయం పక్షాన నిలుచున్న వారిని చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుందని వ్యాఖ్యానించారు.చివరగా మరింత సమాన అవకాశాలు కల ప్రపంచం కోసం జరిపే పోరాటంలో అల్బా-టీసీపీ చారిత్రక ప్రాధాన్యతను ప్రముఖంగా తెలియచేస్తూ సభ్య దేశాలు సంయుక్త డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. సమగ్ర అభివృద్ధి, సామాజిక సమానత్వానికి హామీ కల్పించడం, నాణ్యత గల జీవితాన్ని అందించడం, స్వాతంత్ర్యం, స్వయం నిర్ణయాధికారం, ప్రజల గుర్తింపునకు హామీ కల్పించేందుకు దోహదపడడం అల్బా-టీసీపీ వ్యవస్థాపక లక్ష్యాలని ఆ సంస్థ అధికార వెబ్‌సైట్ పేర్కొంది.



## మంచుకురిసే వేళలో.. హిమగడ్డలా జలపాతాలు..

**బారాముల్లా:** శీతాకాలంలో చలి చంపేస్తోంది. ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువ (మైనస్)డిగ్రీలకు పడిపోతోంది. శ్రీనగర్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత మైనస్ 5.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఓ వైపు మంచు..మరోవైపు కాశ్మీర్ లోయలో చలిగాలులు తీవ్రమవుతున్నాయి. జలపాతాలు కాస్త హిమగడ్డల్లా మారిపోతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని టాంగ్‌మార్గ్ వద్ద ఘనీభవించిన డ్రంగ్ జలపాతం పర్యాటకులను ఆకర్షిస్తోంది. గడ్డకట్టిన జలపాతాలు..ఫౌంటెన్లను చూడటానికి పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు.

# సీఆర్టీలను రెగ్యులరైజ్ చేయండి

### గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శికి ఎస్టీయూటీఎస్ వినతి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆయా ఐటీడీఏ ప్రాంతాల్లో వివిధ పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్ (సీఆర్టీ)లను రెగ్యులరైజ్ చేయాలని ఎస్టీయూటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ శరత్‌ను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. రెగ్యులరైజ్ అయ్యేంతవరకు మినిమమ్ బేసిక్ పే ఇవ్వాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా రెండు వేల మంది సీఆర్టీలు ఏండ్ల తరబడి పనిచేస్తున్నారని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 16 నుంచి నిరవధిక మెరుపు సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. వారికి పనికి తగిన వేతనం లభించడం లేదనీ, ఉద్యోగ భద్రత లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని వివరించారు. వారి సేవలకు గాను ప్రభుత్వ, విద్యా శాఖ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్ పాల్గొన్నారు

## సంఘటిత ఉద్యమాలే సమస్యలను పరిష్కరిస్తాయి

- టాప్ర ఉపాధ్యక్షులు యు.ఆంజనేయులు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు సంఘటితంగా ఉద్యమాలు చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ పర్సన్ల సంఘం (టాప్ర) రాష్ట్ర ఉపాధ్యక్షులు యు ఆంజనేయులు అన్నారు. జీఎస్ నకారా సుప్రీం కోర్టులో పెన్షనర్ల సమస్యల విషయంలో చారిత్రాత్మక తీర్పుని సాధించిన రోజు డిసెంబర్ 17ని జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని జరుపుతారని చెప్పారు.

పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని టాప్ర రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంజనేయులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో టాప్ర ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి, నాయకులు నాగేశ్వర్ రావు, ఎంఎస్ రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, రామచంద్ర, ఎస్ సోమయ్య, ఎం జనార్ధన్ రెడ్డి, సి కమలకుమారి, కృష్ణారావు, జి అశోక్, కృష్ణమోహన్, కొండల్ రావు, రామకృష్ణ, కె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లిబియాలో రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారానికి
# ఐక్యరాజ్యసమితి కొత్త ప్రయత్నాలు



లిబియాలోని ఐక్యరాజ్యసమితి మిషన్ సమస్యలను పరిష్కరించడానికి, చాలా కాలంగా ఆలస్యమైన ఎన్నికలను నిర్వహించడానికి కొత్తగా చొరవను తీసుకుంది. దశాబ్దం క్రితం నాటో మద్దతుతో జరిగిన తిరుగుబాటు మాజీ నాయకుడు ముయమ్మర్ గడాఫీని పదవీచ్యుతుడిని చేసినప్పటి నుంచి ఆ ఉత్తర ఆఫ్రికా దేశం పోటీ ప్రభుత్వాల అరాచకంతో ఛిన్నాభిన్నమైంది. ఐక్యరాజ్యసమితి మిషన్ తాత్కాలిక అధిపతి, లిబియాకు డిప్యూటీ ప్రత్యేక రాయబారి స్టెఫానీ ఖౌరీ సోమవారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జరిగిన సమావేశంలో ఈ ప్రకటన చేశారు. "ఎన్నికల చట్రంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి, సాధారణ ఎన్నికలు నిర్వహించడానికి, లిబియన్లందరికీ ఒకే ప్రభుత్వానికి మార్గం సుగమం చేయడానికి ఐక్యరాజ్యసమితి మిషన్ ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తోంది" అని ఆమె పేర్కొంది. సమయానుకూల లిబియా నిపుణుల కమిటీ నిర్ణయాలు తీసుకోవడానికి సంభాషణల సమూహం కాదని, లిబియా నిర్ణయాధికారులు తదుపరి దశలో పరిగణించవలసిన ఎంపికలను రూపొందించేదని ఖౌరీ స్పష్టం చేశారు. 2011లో గడాఫీ పదవీచ్యుతి, ఉరిశిక్ష తర్వాత లిబియా బలహీనపడింది. ప్రత్యర్థి వర్గాలు ఒకప్పటి సంపన్న దేశంలోని వివిధ ప్రాంతాలను నియంత్రిస్తున్నాయి. ప్రత్యర్థి అధికారులు రాజధాని ట్రిపోలి, తూర్పు నగరం బెంఘాజీలో ఉన్నారు. వారిని ఏకం చేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి, కానీ అవన్నీ విఫలమయ్యాయి. అభ్యర్థుల అర్హత, నియమాలపై భిన్నాభిప్రాయాల కారణంగా, ఫలితాలను ధవీకరించడానికి సంబంధించిన వాటితో సహా, డిసెంబర్ 2021లో జరగాల్సిన ఎన్నికలు చివరి నిమిషంలో రద్దు చేయబడ్డాయి. ప్రధాన మంత్రి అబ్దుల్ హమీద్ అల్- ద్బీబా నేతృత్వంలోని తాత్కాలిక జాతీయ ఐక్యత ప్రభుత్వం (జీఎన్‌యూ) ఎన్నికలకు సిద్ధం కావడానికి ఐక్యరాజ్యసమితి మద్దతుతో కూడిన ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేయబడింది. లిబియా పార్లమెంట్ ఇకపై తాత్కాలిక జాతీయ ఐక్యత ప్రభుత్వ చట్టబద్ధతను గుర్తించదు. కానీ ఎన్నికలు విజయవంతంగా జరిగినప్పుడు మాత్రమే అధికారాన్ని వారసుడికి అప్పగిస్తానని ద్బీబా చెప్పారు.

పరిష్కరించబడని రాజకీయ సమస్యలు, లిబియా జాతీయ ఐక్యత, ప్రాదేశిక సమగ్రతకు ప్రమాదకారులుగా ఉన్నాయని, చమురు సంపన్న దేశ పరివర్తన నిర్మాణాన్ని బలహీనపరుస్తున్నాయని సోమవారంనాడు ఖౌరీ హెచ్చరించారు. ఇటీవలి వారాల్లో, మిషన్ చొరవలోని ప్రధాన అంశాలను లిబియా, ప్రాంతీయ, అంతర్జాతీయ భాగస్వాములతో చర్చించానని ఆమె జోడించారు. ఆదివారం రాత్రి, లిబియన్లతో రాజకీయ ప్రతిష్టంభనను అధిగమించడానికి తమ ప్రణాళికను వివరించానని ఐక్యరాజ్యసమితి మిషన్ తాత్కాలిక అధిపతి చెప్పారు. ఎన్నికలకు దారితీయని ప్రణాళికలను పునరావృతం చేసినందుకు లిబియా ప్రజలకు క్షమాపణ చెప్పాలని దీనికి ప్రతిస్పందనగా, ఐక్యరాజ్యసమితిలో లిబియా శాశ్వత ప్రతినిధి, ట్రిపోలిలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తాహెర్ ఎల్-సోన్నీ భద్రతా మండలి సభ్యులను కోరారు. మిగిలిన విభేదాలను అధిగమించడానికి జాతీయ స్థాయిలో చర్చించటమే ఉత్తమ మార్గమని, తద్వారా మాత్రమే సార్వత్రిక ఎన్నికలను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ఏకాభిప్రాయాన్ని సాధించగలం అని రాయబారి పేర్కొన్నారు.

## మళ్లీ తీవ్రమైన ఢిల్లీ వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ :** మంగళవారం నాటికి ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ తీవ్రతరమయింది. 400 మార్కును దాటి 'తీవ్రమైన కేటగిరి'లోకి పడిపోయింది. కమీషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సిఎక్యూఎం) గణాంకాల ప్రకారం మంగళవారం ఉదయం 7 గంటలకు ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 421గా ఉంది. ఆనంద్ విహార్, అశోక్ విహార్, బవానా, జహంగీర్‌పూర్, అలీపూర్‌తో సహా అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ 400 నుంచి 470గా ఉంది. దీని ప్రకారం ఢిల్లీలో గాలి నాణ్యతను 'వెరీ పూర్' కేటగిరిలో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) వర్గీకరించింది. మరోవైపు ఢిల్లీలోని కనిష్ఠ ఉష్ణోగ్రత 5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయిందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది.

## పెళ్లి రోజున వధువులు అందంగా కనిపించేందుకు యాస్మిన్ కరాచీవాలా ఐదు చిట్కాలు

**నవతెలంగాణ - హైదరాబాద్**

ప్రతి వధువు తమ పెళ్లి రోజున అందంగా కనిపించాలని కోరుకుంటుంది. దాని కోసం పరితపిస్తుంది. అయితే, పెళ్లి రోజు కోసం చేసే ప్రణాళిక, షాపింగ్ మరియు ఆహ్వానాలు వంటి అంతులేని పనుల మధ్య ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్ వంటివి తరచుగా వెనుకబడి పోతుంటాయి. ఫిట్‌నెస్ కోచ్ మరియు పిలాట్స్ నిపుణురాలు యాస్మిన్ కరాచీవాలా, వధువులు ఆత్మవిశ్వాసంతో మరియు ప్రకాశవంతంగా ఉండేందుకు ఈ ఐదు చిట్కాలను అందిస్తున్నారు. కాలిఫోర్నియా బాదంపప్పులను తెలివిగా తినండి: తెలివిగా తినడం అంటే భోజనం మానేయడం లేదా క్రాష్ డైటింగ్ చేయడం కాదు. బదులుగా, అవసరమైన పోషకాలతో సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం కోసం లక్ష్యంగా పెట్టుకోండి. వ్యాయామం కీలకం: వధువు కావడం అంటే నిరంతరం ఎక్కడికో ఒక చోటకు వెళ్తానే వుంటారు మరియు వ్యాయామం చేయడానికి సమయం లేనట్లు అనిపించవచ్చు. హైడ్రేషన్ అవసరం: వధువులు తరచుగా త్రాగునీటిని పట్టించుకోరు, ముఖ్యంగా శీతాకాలంలో దాహం తక్కువగా ఉన్నప్పుడు! నీరు సరిగా త్రాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శ్వాస మరియు కదలిక ద్వారా ఒత్తిడిని నిర్వహించండి: వివాహ సన్నాహాలు ఒత్తిడికి దారితీయవచ్చు, కానీ దానిని సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యం. బుద్ధిపూర్వక శ్వాస మరియు తేలికపాటి యోగా వంటి అభ్యాసాలను చేర్చడం వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుంది మరియు ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది, విశ్రాంతి భావనను ప్రోత్సహిస్తుంది. విశ్రాంతి మరియు పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వండి: కాబోయే వధువుకు సరిగా నిద్ర పట్టదు. విశ్రాంతి అనేది మీ శరీరం కోలుకోవడం, మరమ్మతులు చేసుకోవడం మరియు పునరుజ్జీవనం పొందడానికి అవసరం.

## అంతర్జాతీయ గీతా మహోత్సవంతో మధ్యప్రదేశ్ గిన్నిస్ రికార్డ్

**నవతెలంగాణ - హైదరాబాద్**

సంస్కృతి సంప్రదాయాలతో పాటు ఆధ్యాత్మికతకు అత్యంత విలువను ఇస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ గీతా మహోత్సవం. భోపాల్లో అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏకకాలంలో ఒకేసారి ఎక్కువమంది భగవద్గీతను చదవడం ద్వారా గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పారు. భగవద్గీత కాలాతీత బోధనలను ప్రోత్సహించడం, మధ్యప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పడం అనేది సాధారణం విషయం కాదు. ఎంతోమంది ఆహోరాత్రులు కష్టపడితేనే ఇలాంటి రికార్డులు నెలకొల్పడం సాధ్యం అవుతుంది. ఇక ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధన కోసం ఈవెంట్ లు మరియు రికార్డ్-సెట్టింగ్ కార్యక్రమాలకు ప్రఖ్యాత కన్సల్టెంట్ నిశ్చల్ బరోట్ నాయకత్వంలో నిర్వహించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 3,721 మంది పాల్గొని భగవద్గీత నుండి శ్లోకాలు పఠించారు.

## అందుబాటులోకి కేంబ్రిడ్జ్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్

**నవతెలంగాణ - హైదరాబాద్**

ప్రపంచ వేదికపై పోటీతత్వానికి అవసరమైన భవిష్యత్తు నైపుణ్యాలతో అభ్యాసకులను సన్నద్ధం చేసేందుకు, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ ఇటీవల తన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ ప్రోగ్రామ్ను ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్ 1-8 తరగతుల విద్యార్థులకు సంపూర్ణ ఆంగ్ల భాషా అభ్యాస అనుభవాన్ని అందించేలా రూపుదిద్దారు. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ (ఐఎల్) కేంబ్రిడ్జ్ క్లైమేట్ క్వెస్ట్, యంగ్ పయనీర్స్ వంటి ఇతర కేంబ్రిడ్జ్ ఫ్యూచర్ స్కిల్స్ ఇనిషియేటివ్లలో చేరింది. ఇవి ప్రపంచీకరణకు గురైన విశ్వంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు అభ్యాసకులను సన్నద్ధం చేస్తాయి. నూతన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ ప్రోగ్రామ్, జాతీయ (ఎన్సీఆర్ 2022-23), అంతర్జాతీయ (సీఈఎస్ఆర్) ప్రమాణాలను కలిగి ఉంది. ఇది 1-8 తరగతుల విద్యార్థులకు సమ్మిళిత ఆంగ్ల భాషా అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ లెర్నింగ్ ప్రయాణాన్ని నమోదు చేస్తుంది. ఇది అభ్యాసం మూల్యాంకనం నుంచి అభ్యాసం కోసం మూల్యాంకనం వైపు దృష్టిని మారుస్తుంది.

## టొయోటా కిర్లోస్కర్ ఆధ్వర్యంలో గ్రామీణ కస్టమర్ కనెక్ట్ కార్యక్రమం

**నవతెలంగాణ - హైదరాబాద్**

కస్టమర్ రీచ్ మరియు కనెక్షన్ను పెంపొందించాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దాని అధీకృత డీలర్ల సహకారంతో 'తెలంగాణ గ్రామీణ మహోత్సవ్'ను నిర్వహించింది. డిసెంబర్ 13 నుండి 15, 2024 వరకు జరిగిన మూడు రోజుల కార్యక్రమం, తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ ప్రదేశాలలో సౌలభ్యం, యాక్సెసిబిలిటీని నిర్ధారిస్తూ టొయోటా సమగ్రమైన ఉత్పత్తులు, సేవలను వినియోగదారులకు చేరువ చేస్తుంది. హర్ష టొయోటా, కాకతీయ టొయోటా, మోడీ టొయోటా, ఫార్చ్యూన్ టొయోటాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం మహబూబ్నగర్, మహబూబాబాద్, జనగాం, చేవెళ్ల వంటి ప్రముఖ ప్రదేశాలలో జరుగుతోంది. తెలంగాణ గ్రామీణ మహోత్సవ్ వినియోగదారులకు అమ్మకాలు, సర్వీస్ (టొయోటా సర్వీస్ ఎక్స్‌ప్రెస్ ఆఫర్ కార్ సర్వీస్), యూజ్డ్ కార్ సొల్యూషన్లు (కార్ ఎక్స్ఛేంజ్ ఆఫర్లు), వాహనాలతో పాటు రూ 10,000 వరకు ప్రత్యేక స్పాట్ బుకింగ్ ప్రయోజనాలతో కూడిన సమగ్ర అనుభవాన్ని అందించడానికి రూపొందింది.